చీఫ్‌లీగల్ ఎయిడ్ డిపెన్స్ కౌన్సిల్‌గా భీమార్జున్‌రెడ్డి



నవతెలంగాణ-నల్లగొండరూరల్

నల్లగొండ జిల్లాలోని వివిధ కోర్టుల్లో క్రిమినల్ కేసుల్లో అవసరమైన ముద్దాయిలకు న్యాయ సహాయం అందించేందుకు ప్రధాన న్యాయ సహాయ న్యాయవాదిగా నిమ్మల భీమార్జున్‌రెడ్డిని నియమిస్తూ రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ సభ్య కార్యదర్శి ఆదేశాల మేరకు జిల్లా జడ్జి బివిఎస్ జగ్జీవన్‌కుమార్ సోమవారం ఉత్తర్వులు పంపారు. భీమార్జున్‌రెడ్డి నల్లగొండలో 26ఏండ్లుగా న్యాయవాదిగా పనిచేస్తున్నారు. పెద్దవూర మండలం సంగారం గ్రామానికి చెందిన మధ్యతరగతి రైతు కుటుంబం నుండి వచ్చిన ఆయన ఓయూలో రెండు బంగారు పతకాలు సాధించారు. క్రిమినల్ కేసులో న్యాయ సహాయం కోసం నియమితులైన ఆయన ముద్దాయిలకు ఉచితంగా న్యాయ సహాయం అందించనున్నారు. ఆయనకు గౌరవ వేతనంగా నెలకు రూ.75వేలు చెల్లించనున్నారు.



అనుదినం జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రిభువనగిరి

1

మంగళవారం 31 జనవరి 2023

మృతుల కుటుంబాలకు రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి

హుజూర్‌నగర్: మఠంపల్లి మండలపరిధిలోని గ్రేగోల్డ్ ఫ్యాక్టరీలో రా మెటీరియల్ పడి సోమవారం చనిపోయిన మునగపాటి సైదులు, రెడపంగు సాయి కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియాతో పాటు వారి కుటుంబాలలో ఒకరికి ఉద్యోగాన్ని ఫ్యాక్టరీ యజమాని కల్పించాలని, వారిని ఆర్థికంగా ఆదుకోవాలని మఠంపల్లిజెడ్పీటీసీ జగన్‌నాయక్, మాజీ ఎంపీపీ కొండానాయక్ డిమాండ్ చేశారు.మృతుల కుటుంబాలను వారు ప్రారంభించి మాట్లాడారు.యాజమాన్యం నిర్లక్ష్యం వల్లనే ఇటువంటి ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు.ఈ కార్యక్రమంలో జీహెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు నగేష్, రాథోడ్, తులసీరాంనాయక్, మాజీ ఎంపీటీసీ నాగునాయక్, రంగానాయక్, ఉపసర్పంచ్ వస్త్రంనాయక్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పదవుల కోసం కాదు ప్రజా సమస్యలపై పోరాడేది కమ్యూనిస్టు పార్టీ



- **సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి**

నవతెలంగాణ-మాడుగులపల్లి

పదవుల కోసం కాదు.. ప్రజా సమస్యలపై పోరాడే పార్టీ సీపీఐ(ఎం) అని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటిరంగారెడ్డి అన్నారు. పాములపాడు నుండి మాడ్గులపల్లి వరకు వయా చిరుమర్తి, ఆగామోత్కూర్, ఇందుగుల మీదుగా ఉన్న బీటీ రోడ్డును డబుల్ రోడ్డుగా విస్తరణ చేయాలని కోరుతూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో సోమవారం ఉదయం 10 గంటలకు చేపట్టిన పాదయాత్ర సాయంత్రం 5:30 గంటలకు తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దార్ కు వినతి పత్రం అందజేసి పాదయాత్రను ముగించారు. ఈ సందర్భంగా జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ మాడుగులపల్లి నుండి పాములపాడు రోడ్డు సుమారు 19 కిలోమీటర్ల మేర రెండు జిల్లాలను కలిపి



ఉంటుందని, సింగిల్ రోడ్డు వల్ల ప్రజలు చాలా వరకు ప్రమాదాలకు గురవుతున్నారన్నారు. 50 ఏండ్ల కాలంలో ఉన్నటువంటి సింగిల్ రోడ్డే ఉన్నది కానీ రోడ్డు విస్తరణకు నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కొత్త మండలం ఆయన మాడుగులపల్లి కి సంబంధించి ముగ్గురు ఎమ్మెల్యేలు ఉండి కూడా అభివృద్ధికి నోచుకోవడం లేదన్నారు. ప్రభుత్వాలు మారుతున్నాయి కానీ ఈ రోడ్డు దుస్థితి ఇలాగే ఉంటుందని అన్నారు. ప్రజల సమస్యలు ఉన్నంతకాలం కమ్యూనిస్టు పార్టీ పోరాడుతూనే ఉంటుందన్నారు. ఎవరో కొందరు వ్యక్తులు ఓట్ల కోసమో స్వలాభం కోసమో ఈ పాద యాత్ర చేస్తున్నామని అబద్ధపు మాటలు మాట్లాడుకోవచ్చు కానీ గతంలో సీపీఐ(ఎం) చేసిన పోరాటాలు ఎంటో ప్రజలకు తెలుసు అని అన్నారు. వారు చెప్పే మాయమాటలు ప్రజలు నమ్మరని అన్నారు. అదేవిధంగా పాదయాత్రకు ఊరూరా పార్టీలకతీతంగా సాదరంగా స్వాగతం పలికి బ్రహ్మరథం పట్టిన మహిళలకు, యువకులకు, పెద్దలకు, చిన్నలకు అందరికీ జూలకంటి రంగారెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వేములపల్లి వైస్ ఎంపీపీ పాదూరు గోవర్ధన,మండల కార్యదర్శులు పాదూరు శశిధర్ రెడ్డి,రొండి శ్రీనివాస్, మండల రైతు సంఘం అధ్యక్షుడు దేవి రెడ్డి అశోక్ రెడ్డి, ఇందుగుల సర్పంచ్ ఎర్ర కన్నయ్య, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పుల్లెంల శ్రీకర్, కుక్కడం మాజీ ఎంపీటీసీ బొంగర్ల వెంకన్న మరియు మండల నాయకులు,వివిధ గ్రామాల



కార్యకర్తలు,ప్రజలు పాల్గొన్నారు.

లింక్ రోడ్ల విస్తరణకు తక్షణమే నిధులు మంజూరు చేయాలి

సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి

నవతెలంగాణ-వేములపల్లి

లింకు రోడ్ల విస్తరణ పనులకు నిధులు మంజూరు చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి అన్నారు. సోమవారం మాడుగులపల్లి మండలంలో పాలపాడు నుండి మాడుగులపల్లి వరకు ఉన్న 19 కిలోమీటర్ల రోడ్డును విస్తరించడానికి నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డితో కలిసి పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1970 ప్రాంతంలో మాడుగులపల్లి నుండి పాములపాడు వరకు ఫార్మేషన్ రోడ్డు ఏర్పాటు చేశారని, అనంతరం సీపీఐ(ఎం) హయాంలో



రెండుసార్లు నాబార్డ్ నిధులతో బీటీ రోడ్డు నిర్మించారన్నారు. ప్రస్తుతం రహదారి సమీప గ్రామాల్లో రద్దీ పెరిగిందన్నారు. ఈ రహదారి గుండా రెండు జిల్లాలకు, మూడు నియోజకవర్గాలకు



రాకపోకలు నడుస్తున్నాయన్నారు. అంతేకాకుండా రైతులు, విద్యార్థులు, ఉద్యోగులు, సామాన్య ప్రజానీకం ఈ రాదారి నుండి నిత్యం రాకపోకలు కొనసాగిస్తున్నారన్నారు. రహదారి విస్తరణ చేయకపోవడంతో వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారని, తరచుగా ప్రమాదాల బారినపడి చనిపోతున్నారన్నారు. ఈ ప్రాంత రైతులు పండించిన వ్యవసాయ ఉత్పత్తులను నల్లగొండ, మిర్యాలగూడ, సూర్యాపేట, నకిరేకల్ మార్కెట్లకు తరలిస్తారన్నారు. రహదారి ఇరుకు రోడ్డు కావడంతో ఎదురు వాహనాలు వస్తే ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని తెలిపారు. మాడుగులపల్లి, వేములపల్లి మండలాలకు చెందిన గ్రామాల ప్రజానీకం ఎక్కువగా ఈ రహదారి గుండా సూర్యాపేట, నకిరేకల్, నల్లగొండ, మిర్యాలగూడ ప్రాంతాలకు వెళ్తున్నారన్నారు. వెంటనే మడుగులపల్లి నుండి పాములపాడు మీదుగా భీమవరం



వరకు 22 కిలోమీటర్ల రోడ్డు విస్తరణపనులు చేపట్టాలన్నారు. తరచుగా రోడ్డు విస్తరణ కోసం ఎన్నోమార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చినట్లు తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలని దీని కోసం ఈ బడ్జెట్లో నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పదవుల కోసం చేసే పాదయాత్ర కాదని ప్రజా సమస్యల పరిష్కారానికి చేస్తున్నామన్నారు. కమ్యూనిస్టు పార్టీ ఉద్యమ పార్టీ అన్నారు. ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి పాదూరి శశిధర్ రెడ్డి, రొండి శ్రీనివాస్, వైస్ ఎంపీపీ పాదూరి గోవర్ధన, గీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి చౌగాని సీతారాములు, అశోక్ రెడ్డి, విష్ణు, నాగమణి, పాల్వాయి రామ్‌రెడ్డి, పతాని శ్రీనివాస్, కన్నయ్య, శ్రీకర్, వెంకన్న, ఇందిరా, రేమిడాల బిక్షం, బొంగర్ల వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

గుట్ట మున్సిపాలిటీలో గేమ్ స్టార్ట్

- **చైర్మెన్‌పై అవిశ్వాసం**
- **వైస్ చైర్మన్ కు మినహాయింపు**
- **అన్ని పార్టీలు అవిశ్వాసానికి సై**
- **ఓంటరైన చైర్మెన్**
- **లిగొంగడి దంపతులు ఎటువైపో?**

నవతెలంగాణ- యాదగిరిగుట్ట

గత కొన్ని నెలలుగా యాదగిరిగుట్ట పట్టణంలో చైర్మెన్ మార్పు పై వస్తున్న ఊహాగానాలకు తెరపడింది. అందరూ అనుకున్నట్లుగానే అవిశ్వాసానికి 12 మంది కౌన్సిలర్ల గాను 11 మంది సై అన్నారు. వారందరూ సోమవారం కలెక్టర్‌ను కలిసి అవిశ్వాసం నోటీసులు అందజేశారు. కొంత కాలం క్రితం కాంగ్రెస్ నుండి ఇద్దరు కౌన్సిలర్లను బీఆర్ఎస్‌లో చేర్చుకున్నారు. అప్పటి నుండేచైర్మెన్‌తో రాజీనామా చేయిస్తారని పుకార్లు వెలవడ్డాయి. చైర్మెన్ రాజీనామాకు ససేమీరా అనడంతో పాటు నాలుగేండ్ల పొడగింపున కు గవర్నర్ ఆమోదం తెలుపకపోవడంతో బీఆర్ఎస్ లో చేరిన కాంగ్రెస్ కౌన్సిలర్ ప్రోత్సాహంతో అవిశ్వాసానికి అందరూ రెడీ అయ్యారు.

వైస్ చైర్మెన్‌కు మినహాయింపు

అవిశ్వాసం కేవలం చైర్మెన్‌పైన పెట్టడం వైస్ చైర్మెన్ ను మినహాయించడం చర్చనీయాంశం అయ్యింది.ఈక్వేషన్ లో భాగంగానే వైస్‌చైర్మెన్‌పై అవిశ్వాసం పెట్టడం లేదని తెలిసింది. గుండ్లపల్లికి చెందిన వ్యక్తి ప్రస్తుతం చైర్మెన్ ఉన్నారు. అవిశ్వాసం నెగ్గితే కూడా ఆ గ్రామం వ్యక్తే చైర్మెన్ అయ్యే అవకాశం ఉంది.వైస్ చైర్మెన్ పై అవిశ్వాసం పెడితే యాదగిరి పల్లి కౌన్సిలర్‌కు చెందిన ఆ పదవి కూడా గుండ్లపల్లి వారికి వస్తుందని కారణంతో పాటు వైస్ చైర్మెన్‌కు ఎక్కువ మంది పోటీ పడతారని అనుమానంతో ఊరుకున్నట్టు తెలిసింది. కాంగ్రెస్ కూడా వైస్‌చైర్మెన్ పదవి అడుగుతుందనే అనుమానంతో అవిశ్వాసం పై వెనక్కి తగ్గినట్టు తెలిసింది.

అన్ని పార్టీల విశ్వాసానికి సై

అధికార పార్టీతో పాటు కాంగ్రెస్ , సీపీఐ ఇండిపెండెంట్ లు కూడా అవిశ్వాసానికి జై కొట్టడం సంచలనమయ్యింది. అధికార పార్టీ కౌన్సిలర్లు సొంత చైర్మెన్ అవిశ్వాసం పెట్టడం దానికి ఇతర కౌన్సిలర్లు ఓకే అనడం వెనక పైసల ప్యాకేజీ భారీగానే ఉన్నట్టు పట్టణ ప్రజల అంచనా.



ఒంటరైన చైర్మెన్

మొత్తం 12 మందిలో 11 కౌన్సిలర్లు అవిశ్వాసానికి మద్దతు తెలపడంతో చైర్మెన్ ఒంటరి అయ్యింది. కొన్నిరోజులుగా తెర వెనుక నుండి రాజీనామా చేయాలని భారీ స్థాయిలో ఆమెపై ఒత్తిడి చేసినట్టు సన్నిహితులు పేర్కొంటున్నారు.ఆమె ఒప్పుకోకపోవడంతో పక్క ప్రణాళికతోనే ఒంటరి చేసినట్లు తెలిసింది. దాంతోపాటు మూడేండ్లుగా మున్సిపాలిటీలో జరిగిన పలు పరిణామాలు కూడా ఆమెను ఒంటరి అయ్యేలా చేశాయని వినికిడి.

గొంగిడి దంపతులు ఎటువైపు?

మొత్తం అవిశ్వాసం ఎపిసోడ్‌లో ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, డీసీసీబీచైర్మెన్ గొంగిడి మహేందర్ రెడ్డి పాత్ర పై పట్టణ ప్రజలు చర్చించుకుంటున్నారు. కాంగ్రెస్ నుండి బీఆర్ఎస్‌లో చేరిన ఒక కౌన్సిలర్‌కు చైర్మెన్ హామీతోనే పార్టీలోకి వచ్చాడని ఈ విషయం చైర్మెన్ చెప్పి రాజీనామా చేయాలని కోరినా ఒప్పుకోకపోవడంతో ఆయన అండతోనే అవిశ్వాసం వెళ్లారని చర్చ జరుగుతుంది. బీఆర్ఎస్‌లో గొంగిడి దంపతులను కాదని అవిశ్వాసంపై ఆ పార్టీ కౌన్సిలర్లు సంతకం పెట్టడం ఊహాజనితం అని కూడా అనుకుంటున్నారు. ఇది ఇలా ఉండగా పార్టీ కౌన్సిలర్లకు పట్టణ కమిటీకి అసలు పొసకడం లేదని కూడా తెలుస్తోంది పార్టీ కౌన్సిలర్లు అవిశ్వాసంకు వెళ్లడంతో పట్టణ కమిటీ అధ్యక్షుడు, నాయకులు తీవ్ర అభ్యంతరం చెబుతూ పత్రిక ప్రకటన విడుదల చేశారు. పార్టీలోకి కొంతమంది చీడపురుగులు వచ్చారని వారు పార్టీని బలహీనం చేయాలని చూస్తున్నారని ఇటీవల చేరిన వారిని ఉద్దేశించి పట్టణ నాయకులు ఆ ప్రకటన విడుదల చేశారు. ప్రస్తుత చైర్మెన్, పట్టణ కమిటీ నాయకులు పార్టీ కౌన్సిలర్ల పై గొంగిడి దంపతులకు ఫిర్యాదు చేయడం విశేషం.

బీఆర్ఎస్‌తోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం

నవతెలంగాణ-తుంగతుర్తి

బీఆర్ఎస్‌తోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని, బీఆర్ఎస్ పాలనలో అన్ని గ్రామాల్లో ప్రగతి విప్లవం కొనసాగు తుందని ఉమ్మడి నల్గొండ జిల్లా డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు అన్నారు.సోమవారం మండలపరిధి లోని గానుగుబండ గ్రామంలో ఈజీఎస్ నిధులు రూ.20 లక్షలతో సీసీరోడ్డు పనులకు సర్పంచ్ నల్లు రామచంద్రారెడ్డితో కలిసి శంకుస్థాపన చేసి మాట్లాడారు.ఈ మేరకు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకు వెళ్ళేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్న ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.కేసీఆర్ పాలనలో గ్రామాలకు మహర్దశ వచ్చిందన్నారు.ఉమ్మడి రాష్ట్రంలో పాలకుల నిరాధారణకు నిర్లక్ష్యానికి గురైన అనేక గ్రామాలు నేడు



అభివృద్ధి చెందుతున్నాయన్నారు.అభివృద్ధి, సంక్షేమపథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం దేశానికే దిక్సూచిగా మారిందన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు గుండగాని రాములు గౌడ్, ఉపసర్పంచ్ పరమేష్,గ్రంథాలయ చైర్మెన్ రమేశ్‌గౌడ్, గుండగాని దుర్గయ్య, శ్రీహరి, సూర్య ప్రకాష్, గ్రామఅధ్యక్షులు శ్రీనివాస్, వార్డుసభ్యులు పాల్గొన్నారు.

అనాథ పిల్లల సంరక్షణకు స్మార్ట్‌కార్డులివ్వాలి

నవతెలంగాణ-తిరుమలగిరి

తల్లిదండ్రులు లేని అనాథ పిల్లల సంరక్షణకు కేజీ టు పీజీ వరకు ఉన్నతస్థాయి విద్యను అందించాలని,అందుకు జిల్లాల వారీగా ప్రత్యేక గురుకుల రెసిడెన్షియల్ ఏర్పాటు చేయాలని, తల్లిదండ్రులు లేని అనాథ పిల్లలకు స్మార్ట్‌కార్డులు ఇవ్వాలని, వారికీ ప్రత్యేక రిజర్వేషన్లు కల్పించాలని 2015జూన్ 23న అనాథ పిల్లలకై రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన హామీని అమలు చేయాలని, 8/01/2022న రాష్ట్ర పురపాలక,ఐటీ శాఖ మాత్యులు కేటీఆర్ ఆధ్వర్యంలో జరిగిన మంత్రివర్గ ఉపసంఘం తీర్మానాన్ని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం హైదరాబాదులోని ఇందిరా పార్కులో జరిగే



మహాదీక్షకు అనాథపిల్లలను తీసుకెళ్లారు.ఈ కార్యక్రమంలో మహాజన సోషలిస్ట్ పార్టీ ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇన్‌చార్జి కందుకూరి సోమన్న, ఉమ్మడి నల్గొండ జిల్లా కమిటీ సీనియర్ నాయకులు కందుకూరి శ్రీను, మహాజన సోషలిస్ట్ మండల నాయకులు కందుకూరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

గాంధీ జయంతి,వర్ధంతులను అధికారికంగా నిర్వహించాలి



నవతెలంగాణ-సూర్యాపేట

అహింసామార్గంలో దేశానికి స్వాతంత్ర్య సమపార్జనలో ప్రముఖ పాత్ర పోషించిన జాతిపిత మహాత్మాగాంధీ జయంతి, వర్ధంతిలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించాలని ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మాశెట్టి అనంతరాములు, బండారు రాజాలు తెలిపారు. జాతిపిత మహాత్మాగాంధీ 75వ వర్ధంతి సందర్భంగా సోమవారం స్థానిక ఎంజీరోడ్డులో గల గాంధీ మహాత్ముని విగ్రహానికి పూలమాలలేసి నివాళులర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ అహింసామార్గంలో అప్పటి ప్రజలందర్ని చైతన్యపరిచి బ్రిటీష్ వారిని భారతదేశం నుంచి వెళ్ళగొట్టుటకు కృషి చేసిన మహానుభావుడు గాంధీ అని కొనియాడారు.అలాంటి గొప్ప వ్యక్తి వేడుకలు కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలే నిర్వహించాలన్నారు.సూర్యాపేటలో మహాత్మా గాంధీ విగ్రహం శిధిలావస్థకు వచ్చినందున రాష్ట్ర ప్రభుత్వం కాంస్య విగ్రహం ఏర్పాటు చేయాలని మంత్రి జగదీశ్‌రెడ్డిని కలిసి జిల్లా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేస్తామన్నారు.అనంతరం ప్రభుత్వాస్పత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కక్కిరేణి శ్రీనివాస్, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు వెంపటి సురేష్, ఆర్యవైశ్య యువజన సంఘంజిల్లా అధ్యక్షులు మీలావంశీ, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు సవరాల సత్యనారాయణ,జిల్లా నాయకులు గండూరి కృపాకర్, ఆర్యవైశ్య సంఘం నాయకులు మీలా వాసుదేవ్, గుండా రమేష్, కలకోట లక్ష్మయ్య, గోపారపురాజు, దేవరశెట్టి సత్యనారాయణ, బిక్కుమల్ల కృష్ణ, గుండా శ్రీధర్, నూనె యుగంధర్, బెలిదేశ్రీనివాస్, కర్నాటి కృష్ణ, వంశీ, బచ్చు పురుషోత్తం, మిరియాల సుధాకర్, రాచకొండ శ్రీనివాస్, కలకోట అనిత, మీలా వీరమని, దాచేపల్లి సంధ్య, అనంతులశారద, మిట్టపల్లి శ్రీదేవి చల్లాభారతి, అక్కినపల్లిసంతోషి తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE MACT (PRL, DISTRICT JUDGE) AT NIZAMABAD
O.P.No. 261 of 2021

Between:
Gaddam Murali Manohar @ Murali and others
Petitioners
And
Sri Andem Nagaraju and another
Respondents

To
The Respondent No. 1. Sri Andem Nagaraju, s/o Chinna Venkulu, aged major, occu;l owner of the Lorry bearing No. TS-05-UC-7568 R/o H.No. 5-178, Thallagadda, Miryalaguda, Dist. Nalgonda. (Cell Nos. 9441034226 and 8892919999)

Take notice that the above named petitioners filed the above claim petition for grant of compensation under the provisions of 166 (c) of MV Act.. Several times notices sent to you returned un-served.

Now the case is posted on 07-02-2023 at 10-30 A.M. for your appearance. You are hereby required to appear before the court either in person or through a pleader failing which the matter will be deiced in your absence.

//By order of the court//
V.RAGHUVEER BHUPAL
Advocate,
Nizamabad
Cell: 9848228606

నగదు బదిలీపై మాట తప్పుతున్న సర్కార్

- **ఉద్యమాలకు సిద్ధమవుతున్న గొర్లకాపరులు**
- **జీఎంపీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఉడుత రవీందర**



నవతెలంగాణ -భువనగిరిరూరల్

మునుగోడు ఉప ఎన్నికల ముందు గొర్రెల పంపిణీ పథకంలో నగదు బదిలీ చేస్తామన్న రాష్ట్ర ప్రభుత్వం మాట తప్పుతోందని, ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి ఉడుత రవీందర్ అన్నారు. సోమవారం భువనగిరి మండలం హనుమపురం గ్రామంలో జీఎంపీఎస్ జిల్లా కమిటీ సమావేశం దయ్యాల నరసింహ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గొరకాపర్లకు మునుగోడు ఉప ఎన్నికలు ముందు గొర్రెలకు బదులు లబ్దిదారుల బ్యాంకుల ఖాతాలో నగదు చేసిన ప్రభుత్వం ఎన్నికల అయ్యి ఆరు నెలలు అయినప్పటికీ ఫ్రీజింగ్ ఎత్తివేయకపోవటం వల్ల లబ్దిదారులు సొంత డబ్బులను తీసుకోలేక ఇబ్బందులు పడుతున్నారన్నారని పేర్కొన్నారు. మరోవైపు స్థానిక పశువైద్య అధికారులు లబ్దిదారులతో బ్యాంకు ఓచర్లు, తెల్ల కాగితాలపై సంతకాలు చేయించడం సరికాదన్నారు. గొర్రెల కాపరుల సొమ్ము దళారులకు కట్టబెడితే ఆందోళన పోరాట కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఇచ్చిన వాగ్దానం మేరకు విధివిధానాలు వెంటనే విడుదల చేసి నగదు బదలీ రాష్ట్ర వ్యాప్తంగా ఏకకాలంలోఅమలు చేయాలని కోరారు. ఈ సమావేశంలో సంఘం జిల్లా కార్యదర్శి మద్దెపురం రాజు ఉపాధ్యక్షులు బుడుమ శ్రీశైలం,సహాయ కార్యదర్శులు ఎల్లముల సత్యనారాయణ,కొండె శ్రీశైలం, మద్దెపురం బాలనర్సయ్య, కమిటీ సభ్యులు మన్నెబోయిన రాజలింగం, కసరబోయిన చంద్రయ్య, గుండెబోయిన స్వామి పాల్గొన్నారు.

పులిందర్‌రెడ్డి ఆశయాలు సాధించాలి

నవతెలంగాణ-మునగాల

మండలంలోని నర్సింహులగూడెం మాజీ సర్పంచ్,డీవైఎఫ్ఐ నాయకులు జూలకంటి పులిందర్‌రెడ్డి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు కోరారు.సోమవారం మునగాలలో అమరవీరుల స్మారక భవనంలో పులిందర్‌రెడ్డి 9వ వర్ధంతి సభ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి వెంకటేశ్వర్లు పూలమాలలేసి నివాళు లర్పించారు.అనంతరం మాట్లాడుతూ పులిందర్‌రెడ్డి రాజకీయ ఎదుగుదలను చూసి ఓర్వలేక కాంగ్రెస్ గూండాలు దారి కాచి హత్య చేశారన్నారు.గ్రామ పంచాయతీ ఎన్ని కల్లో ఘోరం గా ఓటమి పాలైన ప్రత్య ర్థులు నెల రోజులకే పులీందర్ రెడ్డి ని హత్య చేసేందుకు కుట్ర పన్నారని తెలిపారు.ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దేవరం వెంకటరెడ్డి, మండలకార్యదర్శి చందా చంద్రయ్య, మండల కార్యదర్శివర్గ సభ్యులు దేశిరెడ్డి స్టాలిన్‌రెడ్డి,ఎస్‌కె.సైదా, డీవైఎఫ్ఐ నాయకులు గడ్డం వినోద్ పాల్గొన్నారు.

నర్సింహులగూడెంలో..

డీవైఎఫ్ఐ డివిజన్ నాయకులు, నర్సింహులగూడెం మాజీ సర్పంచ్ జూలకంటి పులిందర్‌రెడ్డి9 వర్ధంతి సభను నర్సింహుల గూడెంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పులిందర్‌రెడ్డి స్థూపం వద్ద పార్టీ జెండాను పార్టీ మండల కార్యదర్శి రాపోలు సూర్యనారాయణ అవిష్కరించి మాట్లాడారు. పులిందర్‌రెడ్డి గ్రామపంచాయతీ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలుపొందారని చెప్పారు.



గ్రామంలో పేద ప్రజల సమ స్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్న క్రమంలో ఆయన్ను కత్తులు, గొడ్డళ్ళతో అతి కిరాతకంగా నరికి చంపారని ఆవేదన వ్యక్తం చేశారు.గ్రామంలో సీసీరోడ్ల నిర్మాణం కోసం పంచాయతీరాజ్ అధికారులను కలిసేందుకు అతని మిత్రుడు పిడమర్తి అబ్రహంతో కలిసి కోదాడకు వెళ్తున్న క్రమంలో కాంగ్రెస్ గూండాలు హత్య చేశారని గుర్తుచేశారు గ్రామానికి చెందిన ముదిరెడ్డి ఆదిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, బొంత శ్రీనివాస్‌రెడ్డి, షేక్ అమీర్ కూడా ఇదే తరహా హత్యకు గురైయ్యారని తెలిపారు.వారి ఆశయ సాధనకు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ జూలకంటి కొండారెడ్డి, మాజీ ఎంపీటీసీ జూలకంటి విజయలక్ష్మి, శాఖ కార్యదర్శులు నందిపాటి శ్రీరాములు, మారం వెంకటరెడ్డి, సీఐటీయూ రాష్ట్ర నాయకురాలు సోమపంగు రేణుక, మెంతబోయిన వీరస్వామి, పిడమర్తి అబ్రహంలింకన్, గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు ఉబ్బపెల్లి సత్యనారాయణ, మొగిలిచర్ల రమేష్, పోకల వెంకన్న, సోమపంగు రమేష్, రాచకొండ భగత్‌సింగ్, సోమపంగు వీరబాబు, నాగరాజు, కొప్పుల నారాయణ,ముదిరెడ్డి కర్నాకర్‌రెడ్డి, కాంపాటి వీరబాబు, పిడమర్తి నాగయ్య పాల్గొన్నారు.

మృతి చెందిన ఇద్దరు కాంట్రాక్టు కార్మికులకు రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా



నవతెలంగాణ-సూర్యాపేట

మఠంపల్లి మండలకేంద్రలోని గ్రే గోల్డ్ సిమెంట్ పరిశ్రమలో ప్రమాదంలో చనిపోయిన మునగపాటి సైదులు, సాయికుమార్ కుటుం బాలకు రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించ డంతో పాటు కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక ప్రభుత్వ మెడికల్ కాలేజీలో సాయికుమార్ మృతదేహాన్ని ఆయన సందర్శించి కుటుంబసభ్యులను పరామర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గతేడాది కూడా ఇదే విధంగా ఒక కార్మికుడు చనిపోయా డని తెలి పారు.యాజమాన్యం నిర్లక్ష్యం,పని ఒత్తిడి కారణంగానే తరుచూ ప్రమాదాలు జరిగి కార్మికులు చనిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.చనిపోయిన కార్మికుల కుటుంబాలు నిరుపేద కుటుంబాలని, రెక్కాడితే కానీ కడుపు నిండని పరిస్థితి ఉందన్నారు.కుటుంభానికి ఆసరాగా ఉండే కొడుకులు చనిపోవడం ఆ కుటుంబాలకు తీరని నష్టమన్నారు.ఇప్పటికైనా కంపెనీ యాజమాన్యం కార్మికుల ప్రాణాల పట్ల భద్రత తీసుకోవాలని డిమాండ్ చేశారు. చనిపోయిన వారి కుటుంబసభ్యులతో ఎలాంటి భేరసారాలకు పోకుండా నష్టపరిహారం చెల్లించాలని,లేనిపక్షంలో సీఐటీయూ ఆధ్వర్యంలో కార్మికుల పక్షాన పోరాడ్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో వల్లపుదాసు సాయి కుమార్, శ్రీను, సాంబయ్య, జగదీశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

PUBLIC NOTICE

All the public in general are hereby informed that is proposing to mortgage her owned schedule mentioned property of **Sri.Banothu Yakkoob S/o. Late Bojya, R/o H.No.3-7, Hemla Thanda, H/o. Mamidiyala, Tirumalagiri Revenue Mandal, Suryapet District** in favour of Shriram Finance Ltd., Suryapeta Branch towards collateral security for obtaining loan. If anybody has got any objection or claim/charge over the schedule property may approach the below mentioned office within one week with authenticated documents in support of their claim, otherwise otherwise my client would proceed to sanction the loan.

SCHEDULE OF THE PROPERTY

All that H.No.3-147 (Assessment No 449) admeasuring 320 Sq. Yards Equalent to 267.56 Sq. Mts. With 420 Sq. Fts Ground Floor RCC Roofing with all eminities aged 15 years Situated at Grampanchayath Board Kokya Naik Thanda H/O Mamidala Revenue Village, Tirumalagiri Revenue Mandal, Suryapet District is bounded as under :-

NORTH : Banothu Yakoob Land.
SOUTH : Banothu Somla Land.
EAST : 100 Feet Thoruru to Tirumalagir Road. **WEST :** Banothu Yakoob Land.

Y.CHANDRA SEKHAR REDDY
Advocate,HIG-3 APHB Colony,
Miryalaguda,Nalgonda Dist.
Cell:9440481223.

IN THE COURT OF THE HON'BLE 1ST DISTRICT AND SESSIONS JUDGE: AT BHONGIR
O.S.No. 43 OF 2021

Between:-
Jambula Ganesh Reddy and another
...Plaintiffs.
AND
Dumbala Dashamantha Reddy and others
...Defendants.

To
D.No.8:Dumbala Anjush Reddy D/o.Late. Mahender Reddy, Aged about 52 years, House wife R/o.Saidapur Village of Yadagirigutta Mandal, Dist.Yadadri-Bhongir.
D.No.11: Kannekoti Mallesh S/o.Pandu, Aged about 54 years, Agriculture R/o.Mallapur Village of Yadagirigutta Mandal, Dist.Yadadri-Bhongir.

Take notice that the above named plaintiff field the above said for specific performance of contract for registration of sale deed and the above said suit is posted on 03-02-2023 for your appearance. As such you the above named defendants shall appear before the said court on the above said date at 10.30 A.M in person or through your pleader, otherwise the matter will be decided in your absence.

(BY ORDER OF THE COURT)
JUKANTI RAVINDAR
CH.AILAIAH & K.PRAMOD KUMAR
ADVOCATES:BHONGIR.
Cell: 9848511755
Counsel for the Plaintiffs.



పెండింగ్ స్కాలర్షిప్‌ను వెంటనే విడుదల చేయాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ



పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ స్కాలర్షిప్ నిధులను వెంటనే మంజూరు చేయాలని మాజీ ఎమ్మెల్యే రేపాల శ్రీనివాస్ కోరారు. సోమవారం స్థానిక విజేత డిగ్రీ కళాశాలలో విద్యార్థులతో మాట్లాడారు. ఏళ్ల తరబడి ఫీజు రీయింబర్స్‌మెంట్‌ట్, స్కాలర్షిప్ విడుదల చేయకపోవడంతో విద్యార్థులు ఉన్నత విద్య అభ్యసించా లేకపోతున్నారని వాపోయారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలగాని వెంకటేష్ గౌడ్, ఎన్ఎస్‌పి రాష్ట్ర ఉపాధ్యక్షులు హరినాయక్, విజేత కాలేజీ ప్రెసిడెంట్ నవీన్, శివ, సుభాష్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కనుల పండుగగా చెరువుగట్టులో శేష వాహన సేవ

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



మండల పరిధిలోని చెరువుగట్టులో గల శ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా రెండవ రోజు సోమవారం చెరువుగట్టు దేవాలయంలో స్వామివారికి శేష వాహనపై సేవను కన్నుల పండుగగా చేశారు. మంగళ వాయిద్యాల మధ్య గట్టుపై శేష వాహనంపై ఊరేగించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎస్.నవీన్, ఆలయ ప్రధాన అర్చకులు పోతులపాటి రామలింగేశ్వర శర్మ, స్థానిక ఎస్సై బొడిగె రామకృష్ణగౌడ్, ఇంద్రసేనారెడ్డి, తిరుపతిరెడ్డి, వంశీ, శ్రీనివాసరెడ్డి, శంకర్ , నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హాస్పిటల్ కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనమివ్వాలి

● సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ డెస్క్



రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ 60 ప్రకారం ప్రభుత్వ హాస్పిటల్‌లో పనిచేస్తున్న శానిటేషన్, పేషంట్ కేర్, సెక్యూరిటీ గార్డ్స్, మెడికల్ కళాశాల అవుట్సోర్సింగ్ కార్మికులందరికీ కనీస వేతనం పిఎఫ్, ఈఎస్ఐతో కలిపి రూ.15,600 ఇవ్వాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి అన్నారు. తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) నల్లగొండ జిల్లా కేంద్ర హాస్పిటల్ వర్కర్స్ జనరల్ బాడీ సమావేశం సోమవారం హాస్పిటల్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా వీరారెడ్డి మాట్లాడుతూ నూతనంగా వచ్చిన ఔట్సోర్సింగ్ ఏజెన్సీతో మాట్లాడడం జరిగిందని, వారికి జీవో ప్రకారం పీఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా చెల్లించాలని, సంవత్సరానికి రెండు జతల యూనిఫాం, వారాంతపు సెలవులు, క్యాజువల్ లీవులు అమలు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఔట్‌సోర్సింగ్ కార్మికులకు రావలసిన సౌకర్యాలను హాస్పిటల్ చైర్మెన్, జిల్లా కలెక్టర్, సూపరిండెంట్ పర్యవేక్షణ ఉండాలని కోరారు. కార్మికులకు రావాల్సిన సౌకర్యాలు కల్పిస్తూ పారిశుద్ధ్య నిర్వహణ పటిష్టంగా జరిగే విధంగా చూడాలని కోరారు. సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా సీఐటీయూ పోరాటాల ఫలితంగా జీవో 60 అమలు చేస్తూ స్థానికంగా టెండర్లు వేయాలని ప్రభుత్వం ఆదేశించిందన్నారు. దాని ప్రకారం టెండరు వేయడంలో హాస్పిటల్ అధికారులు చేస్తున్న నిర్లక్ష్యాన్ని ఎండగడుతూ అనేక మార్లు ధర్నాలు చేశామని, మంత్రి హరీష్‌రావు దగ్గరకు వెళ్లి రెండుసార్లు వినతిపత్రం ఇచ్చామని, జిల్లా కలెక్టర్‌కు పలుమార్లు విజ్ఞప్తి చేసిన తరువాత నేడు టెండర్ ప్రక్రియ ముగిసి అవుట్సోర్సింగ్ ఏజెన్సీ జనవరి నుండి నూతన వేతనాలు అమలు జరిపే విధంగా కృషి జరిగిందని తెలిపారు. పోరాటాల ఫలితంగా సాధించుకున్న వేతనాన్ని పీఎఫ్, ఈఎస్ఐ, గుర్తింపు కార్డులు, యూనిఫామ్ అమలు జరిగే విధంగా యూనియన్ పోరాడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) నల్లగొండ ప్రభుత్వ హాస్పిటల్ యూనిట్ కమిటీ అధ్యక్షులు మునగ వెంకన్న, కార్యదర్శి బీ. నరేష్, కోశాధికారి నాగమణి, పర్వతం రామయ్య, అంబటి కృష్ణ, సురేష్, అండాలు, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు వేగంగా పూర్తి చేయాలి

● జిల్లా కలెక్టర్ టీ.వినయ్ కృష్ణారెడ్డి ● అభివృద్ధి పనులు పరిశీలించిన జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే కంచర్ల

నవతెలంగాణ-నల్లగొండ డెస్క్



నల్లగొండ పట్టణం అభివృద్ధి, సుందరీకరణలో భాగంగా చేపట్టిన రహదారుల విస్తరణ, అభివృద్ధి, మీడియన్, స్టార్మ్ వాటర్ డ్రెన్ పనులు త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ టీ.వినయ్ కృష్ణారెడ్డి అధికారులను, ఏజెన్సీలను ఆదేశించారు. సోమవారం స్థానిక శాసన సభ్యులు కంచర్ల భూపాల్‌రెడ్డితో కలిసి పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనులు పరిశీలించారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1.30 గంటల వరకు పట్టణంలో అభివృద్ధి పనులు పరిశీలించి సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. పట్టణంలో ప్రత్యేక అభివృద్ధి నిధుల నుండి 6 కోట్ల వ్యయంతో చేపట్టిన వరద కాల్వ పనులకు శాసన సభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి, కలెక్టర్ టీ.వినయ్ కృష్ణారెడ్డి శంఖుస్థాపన చేశారు. రూ.2 కోట్ల వ్యయంతో మహిళా ప్రాంగణం నుండి ఔట్ డోర్ స్టేడియం వరకు, 2 కోట్లతో సాగర్ రోడ్ నుండి గంధం వారి గూడెం కుంట వరకు, 2 కోట్లతో ఎల్ఎస్.గుట్ట నుండి బక్కతాయి కుంట వరకు చేపట్టిన వరద కాల్వ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఉదయం తొలుత మర్రిగూడ బైపాస్ వద్ద నిర్మించ నున్న ఫ్లై ఓవర్ పై ఆర్ అండ్ బీ అధికారులతో చర్చించి సూచనలు చేశారు. మర్రి గూడ బైపాస్ నుండి క్లాక్ టవర్ వరకు రహదారి అభివృద్ధి పనులు, మీడియన్, ఫుట్ పాత్ పనులు పరిశీలించారు. హైద్రాబాద్ రోడ్ మానస విహార్ వద్ద మురుగు నీరు పోయేందుకు డ్రైన్ నిర్మాణం చేయాలని స్థానికులు కోరగా పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని శాసన సభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి, కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డిలు తెలిపారు. ఐటీ టవర్ నిర్మాణ పనులు, సమీకృత వెజ్, నాన్ వెజ్ మార్కెట్ నిర్మాణ పనులు పరిశీలించారు. సమీకృత వెజ్, నాన్ వెజ్ మార్కెట్ ఎలివేషన్ పనులు పై సూచనలు చేశారు. ఎన్జీ కళాశాల నూతన భవన నిర్మాణ పనులు పరిశీలించారు. స్థానిక శాసన సభ్యులు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ఆదేశాలు సూచనల మేరకు, మంత్రి కేటీఆర్, జిల్లా మంత్రి జగదీశ్‌రెడ్డి సహకారంతో పట్టణంలో సుమారు 1400 కోట్ల వివిధ అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని తెలిపారు. కళాభారతి నిర్మాణం, ఉదయ సముద్రం ట్యాంక్ బండ్, శిల్పారామం, వల్లనరావు చెరువు అభివృద్ధి పనులు, మెడికల్ కళాశాల పనులు చేపట్టినట్లు తెలిపారు. మార్చిలోగా రహదారి అభివృద్ధి విస్తరణ పనులు ప్రారంభం కళాభారతి, ఉదయ సముద్రం ట్యాంక్ బండ్ పనులకు మంత్రి కేటీఆర్ ద్వారా శంకుస్థాపన చేసే దిశగా పనులు కొనసాగుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ మందడి సైధి రెడ్డి, మున్సిపల్ కమిషనర్ డాక్టర్ కేవీ.రమణాచారి, వివిధ శాఖల అధికారులు, కౌన్సిలర్‌లు పాల్గొన్నారు.

పేదల సొంతింటి కల నెరవేర్చాలి

● సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శ్రీశైలం



మునుగోడు

నవతెలంగాణ-మునుగోడు

పేదలకు సొంతింటి కల నెరవేర్చాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని సీపీఐ(ఎం) కార్యాలయంలో ఏర్పాటు చేసిన మండల సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. సొంతం ఇంటి స్థలం ఉన్న నిరుపేదలందరికీ ప్రభుత్వం రూ.5 లక్షలు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సొంత ఇంటి స్థలాలు కలిగి ఉన్నవారికి ప్రభుత్వం 3 లక్షల రూపాయలు మంజూరు చేస్తామనిహామీ ఇచ్చి, నేటికీ అమలు చేయకుండా జాప్యం చేస్తుందన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా 3 లక్షల ఏ మూలకు సరిపోవని తెలిపారు. ఇంటి మెటీరియల్ ధరలు పెరిగినందున, తక్షణమే ప్రభుత్వం 5 లక్షల రూపాయలు మంజూరు చేసి నిరుపేదలను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం ఫిబ్రవరి 3న తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా, ఫిబ్రవరి 9న హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద జరిగే ధర్నాలో పేదలందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఇదే సందర్భంగా వృత్తి రక్షణ, వృత్తి సంక్షేమం కోసం జరిగే బడ్జెట్ సమావేశాలలో 20,500 కోట్ల రూపాయలు వృత్తిదారులకు కేటాయించి, విధి విధానాలు రూపొందించి వృత్తిదారులను ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) చండూరు మండల కార్యదర్శి మోగుదాల వెంకటేశం, చండూరు మండల సహాయ కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ గౌడ్, మండల కమిటీ సభ్యులు గౌసియా బేగం, కొత్తపల్లి నరసింహ, చిట్టి మల్ల లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

చండూర్ : పేదలకు సొంతింటి కల నెరవేర్చాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం అన్నారు. సోమవారంసిపిఎం చండూరు మండలం కమిటీ సమావేశం సీపీఐ(ఎం) మండల సహాయ కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ గౌడ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) చండూరు మండల కార్యదర్శి మోగుదాల వెంకటేశం, చండూరు మండల సహాయ కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయగౌడ్, మండల కమిటీ సభ్యులు గౌసియా బేగం, కొత్తపల్లి నరసింహ, చిట్టిమల్ల లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణీ అర్జీలను త్వరగా పరిష్కరించాలి

నవతెలంగాణ-నల్లగొండ డెస్క్

ప్రజావాణిలో వచ్చే అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు అధికారులకు సూచించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో జిల్లా నలుమూలల నుండి వచ్చిన ఫిర్యాదీదారుల నుండి 67 అర్జీలను స్వీకరించి సంబంధిత అధికారులకు ఎండార్స్ చేశారు. ఇందులో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, ధరణి,దళిత బంధు, సదరం సర్టిఫికెట్ లు,అర్ అండ్ ఆర్ ప్యాకేజీ సంబంధించినవి, ఇతర శాఖలకు సంబంధించిన విజ్ఞప్తులు వచ్చాయి. అట్టి విజ్ఞప్తులను ఆయా శాఖాధికారులకు అందజేస్తూ ప్రతి ఆర్జిని ప్రజావాణి వెబ్ పోర్టల్‌లో నమోదు చేయడం జరుగుతుందని, జిల్లా అధికారులు తమ శాఖకు సంబంధించి వచ్చిన ఆర్జీలను పెండింగ్ లేకుండా పరిష్కరించి వెబ్ పోర్టల్ నందు అప్ డేట్ చేయాలని సూచించారు. తమ పరిధిలో లేని ఆర్జీల పరిష్కారం కోసం సంబంధితులకు తగు సలహాలు, సూచనలు ఇవ్వాలని అన్నారు.

పీఆర్సీ ఏరియర్స్ బకాయిలు వెంటనే చెల్లించాలి

నవతెలంగాణ-నల్లగొండ డెస్క్



మున్సిపల్ కార్మికులకు రావలసిన 11వ పీఆర్సీ ఏరియర్స్ బకాయిలు వెంటనే చెల్లించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు, మాజీ కౌన్సిలర్ ఎండీ.సలీం కోరారు. సోమవారం మున్సిపల్ కమిషనర్ కేవీ.రమణాచారికి తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో సమ్మె నోటీస్‌ను అందించారు. ఈ సందర్భంగా సలీం మాట్లాడుతూ 2021 జూన్ నుండి 11వ పీఆర్సి పెరిగిన వేతనాలు మున్సిపల్ కార్మికులకు అమలు చేస్తామని ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చిందని తెలిపారు. నలగొండ మున్సిపాలిటీలో జూన్ 2022 నుండి పెరిగిన వేతనాలు అమలు చేశారని, రావలసిన పెండింగ్ ఏరియర్స్ వెంటనే ఇవ్వాలని కోరారు. లేనిపక్షంలో సమ్మె చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ పట్టణ కార్యదర్శి పెరికి కృష్ణ, వర్కింగ్ ప్రెసిడెంట్ పేర్ల సంజీవ, పందుల లింగయ్య, చింతకాయల సంతోష్, శ్రీదేవి, జీడిమెట్ల నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ కార్మికుల పాదయాత్రను జయప్రదం చేయండి

● సీఐటీయూ జిల్లా అధ్యక్షులు చినపాక

నవ తెలంగాణ-దామరచర్ల



గ్రామపంచాయతీ కార్మికుల మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని , కనీస వేతనం19 వేలు ఇవ్వాలని, పర్మినెంట్ ఇతర సమస్యల పరిష్కారం కోసం వచ్చే నెల12న పాలకుర్తి నుండి 28న హైదరాబాద్ వరకు వెళ్లే పల్లె నుండి పట్నం పాదయాత్రను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణలి పిలుపునిచ్చారు. తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) దామరచర్ల మండలం జనరల్ బాడీ సమావేశం సోమవారం ఎండీ. జహీర్ అధ్యక్షతన స్థానిక సీఐటీయూ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. గ్రామపంచాయతీలలో పారిశుద్ధ్యం మంచినీటి సరఫరా, వీధిలైట్ల నిర్వహణ పన్నుల వసూలు అనేక రకాల పనులు చేస్తూ సేవలందిస్తున్న గ్రామపంచాయతీ కార్మికులకు వేతనాలు పెంచకుండా రూ.8,500 వేతనంతో వెట్టి చాకిరి చేయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో వివిధ కేటగిరీలుగా ఉన్న ఉద్యోగులను జీవో నెంబర్ 51 ద్వారా మల్టీపర్పస్ విధానాన్ని తెచ్చి కార్మికులను అనేక వేధింపులకు గురి చేస్తూ పనిగంటలు సెలవులు లేకుండా అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారని విమర్శించారు. అనేక ఏండ్లుగా పనిచేస్తున్న కార్మికులందరికీ పరిమెంట్ చేయాలనే డిమాండ్ చేశారు. జిల్లాలో కార్మికులను సర్పంచులు, కార్యదర్శులు వేధింపులకు గురి చేస్తున్నారని, పంచాయతీతో సంబంధంలేని నర్సరీ, ఇతర పనులు చేస్తున్నారని, అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. డీపీఓ ఇచ్చిన సర్కులర్ ఆధారంగా అందరికీ పోస్టల్ బీమా అమలు చేయాలని కోరారు. సమస్యల పరిష్కారం కోసం17 రోజులపాటు రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న జీపీ కార్మికుల పాదయాత్రను జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా నాయకులు బైరం దయానంద్, నాయకులు ఎస్. పాప నాయక్, విజయ్, ఏ. సైదులు, సుందరమ్మ, శ్రీరాములు,తదితరులు పాల్గొన్నారు.

చేతి వృత్తిదారులకు బడ్జెట్‌లో 25వేల కోట్ల నిధులు కేటాయించాలి

నవతెలంగాణ-నల్లగొండడెస్క్



చేతి వృత్తిదారులకు రాష్ట్ర బడ్జెట్లో 25 వేల కోట్లు నిధులు కేటాయించి వృత్తుల వారీగా ఖర్చు చేయాలని సోమవారం నల్లగొండ కలెక్టరేట్ ఏవో మోతిలాల్‌కు చేతి వృత్తి దారుల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా చేతి వృత్తిదారుల సంఘం రాష్ట్ర నాయకులు బండ శ్రీశైలం, గంజి మురళీధర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న చేతి వృత్తిదారులకు అభివృద్ధి సంక్షేమ కార్పొరేషన్ ఏర్పాటు చేసి వాటికి నిధులు కేటాయించాలన్నారు. అరకొరగా కేటాయించిన నిధులను ఖర్చు చేయకుండా కేవలం కార్పొరేషన్లకు నామినేటెడ్ పదవులు భర్తీ చేసి రాజకీయ నిరుద్యోగాన్ని తీర్చుకున్నది తప్ప వీటి ద్వారా చేతివృత్తిదారుల అభివృద్ధికి ఏమాత్రం ప్రయోజనం జరగలేదని ఆవేదన చెందారు. 2023 రాష్ట్ర బడ్జెట్లో చేతి వృత్తుల అభివృద్ధి కోసం నిధులు కేటాయించి నిధులను ఖర్చు చేయాలని చేతి వృత్తిదారుల సంఘం రాష్ట్ర నాయకులు బండ శ్రీశైలం, గంజి మురళీధర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చేతివృత్తులపై జీఎస్టీని పూర్తిగా రద్దు చేయాలన్నారు. అందరికీ ఉచితంగా ఇల్లు నిర్మించాలని, ప్రతి వృత్తిదారుని కుటుంబానికి బీసీ బందు కింద 10 లక్షల ఆర్థిక సహాయం ప్రకటించాలని, అర్హత కలిగిన వృత్తిదారులందరికీ వృద్ధాప్య పెన్షన్లు 5000 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఏవోను కలిసిన వారిలో చేతి వృత్తిదారుల సంఘం సమన్వయ కమిటీ నాయకులు అవిశెట్టి శంకరయ్య, సాగర్ల మల్లేశం, కర్నాటి శ్రీరంగం, కొండా వెంకన్న, చెరుకు పెద్దలు, మురారి మోహన్, తదితరులు ఉన్నారు.

ఫిబ్రవరిలో పోడు భూముల పంపిణీ

వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి సత్యవతి రాథోడ్

నవతెలంగాణ-నల్లగొండ డెస్క్



ఫిబ్రవరి నెలలో పోడు భూముల పట్టాలను అర్హులకు పంపిణీ చేయనున్నట్టు రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమం, గిరిజన అభివృద్ధి శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ తెలిపారు. సోమవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమం, గిరిజన అభివృద్ధి శాఖ మంత్రి సత్యవతి రాథోడ్, రాష్ట్ర అటవీశాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి రాష్ట్ర స్థాయి ఉన్నతస్థాయి అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్‌లతో కంటి వెలుగు, మన ఊరు మన బడి, పోడు భూములు, పామ్ ఆయిల్, ఉపాధ్యాయుల బదిలీలు, జీఓ 58, 59 లపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సత్యవతి రాథోడ్, మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడారు. ఈ వీడియో సమావేశంలో జిల్లా కలెక్టర్ టీ.వినయ్‌కృష్ణారెడ్డి, అదనపు కలెక్టర్ ఖుష్బు గుప్తా, అదనపు కలెక్టర్(రెవెన్యు) భాస్కర్ రావు, అటవీ శాఖ కన్జర్వేటర్ శివానీ డోగ్రా, డీఎఫ్ఓ రాం బాబు, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఇంఛార్జి అధికారి రాజ్ కుమార్, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కొండల్ రావు, విద్యాశాఖ అధికారి బిక్ష పతి, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సంగీత లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నర్సింహకు వేముల వీరేశం నివాళ్లు

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మండల పరిధిలోని చెర్వుగట్టు అలయ మాజీ చైర్మెన్ ఎల్లారెడ్డిగూడెం గ్రామానికి చెందిన నల్ల వెంకన్న తండ్రి నల్ల నర్సింహ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన దశదిన కర్మకు సోమవారం మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం హాజరై చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుంజు కొండయ్య, మాజీ సర్పంచ్ అచ్చులు, వేముల నరసింహ గద్దం పశుపతి, బింగి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగుల భవిష్యత్తు అంధకారం

నవతెలంగాణ-మిర్యాలగూడ

వ్యాపార వెత్త గౌతం ఆదాని గ్రూపుకు ఎల్ఐసీ, ఎస్బీఐ ఇచ్చిన రుణాల్లో 67శాతం డబ్బులు సీపీఎస్ ఉద్యోగులకు చెందినవేనని హిండెన్బర్గ్ వెల్లడించినదని తెలంగాణ సీపీఎస్ ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మనబోయిన శ్రీనివాస్ అన్నారు. సోమవారం యూనియన్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆదాని అప్పు సీపీఎస్ ఉద్యోగుల పాలిట ముప్పుగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆదానీ గ్రూపుకు చెందిన కంపెనీల్లో ఎల్ఐసీ, ఎస్బీఐ ఇచ్చిన రుణాల్లో ఎల్ఐసి 77 వేల కోట్లు, ఎస్బిఐ 80 వేల కోట్లు పెట్టుబడులు పెట్టాయని, ఇప్పుడు ఆ కంపెనీల షేర్లు పతనం కావడంతో దేశంలోని 84 లక్షల సీపీఎస్ ఉద్యోగుల సొమ్ము ఆవిరైపోతుందని తెలిపారు. కమీషన్లకు ఆశపడి కార్పోరేట్లకు లాభం చేకూర్చేందుకు సీపీఎస్ ఉద్యోగుల సొమ్మును వాడుకుంటారో లేక ప్రభుత్వ ఉద్యోగుల కుటుంబాల సంక్షేమం కోసం పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరిస్తారో కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. పీఎఫ్ ఆర్డీఏ నియమించిన ఫండ్ మేనేజర్లలో ఎల్ఐసి పెన్షన్ ఫండ్, ఎస్బిఐ పెన్షన్ ఫండ్‌లో భాగమేనని అందులో సీపీఎస్ ఉద్యోగులు చెల్లించే వాటాలున్నాయని ఎల్ఐసీలో 33 శాతం, ఎస్బీఐలో 34 శాతం పెట్టుబడులు ఉన్నాయన్నారు. రెండు రోజుల్లో స్టాక్ మార్కెట్‌లో ఆవిరైన 4 లక్షల కోట్లలో ఎల్ఐసీవే 18 వేల కోట్లు, ఎస్బిఐవి 54 వేల కోట్లు ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో ఇప్పటికీ పాత పెన్షన్ విధానాన్ని కొనసాగుతుండగా సీపీఎస్ విధానం వల్ల ఉద్యోగులకు జరుగుతున్న నష్టాన్ని గుర్తించి ఇప్పటివలే రాజస్థాన్, ఛత్తీస్‌ఘడ్, జార్ఖండ్, హిమాచల్ ప్రదేశ్, పంజాబ్ రాష్ట్రాలు సీపీఎస్ విధానం రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరించాయని అదే తరహాలో తెలంగాణలో కూడా 1.75 లక్షల సీపీఎస్ ఉద్యోగుల కుటుంబాల సంక్షేమం కోసం రిటైర్మెంట్ అనంతరం వారికి ఆర్థిక భద్రత కల్పిస్తూ పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని ప్రభుత్వాన్ని కోరారు.

మౌలిక వసతులను త్వరగా పూర్తి చేయాలి

అదనపు కలెక్టర్ ఖుష్బు గుప్తా

నవతెలంగాణ-పెద్దఅడిశర్లపల్లి

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మన ఊరు మనబడి కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కల్పనల కోసం చేపట్టిన అంతర్గత, టాయిలెట్ల పనులను త్వరగా పూర్తిచేయాలని అదనపు కలెక్టర్ ఖుష్బు గుప్త అన్నారు. సోమవారం మండలంలో గల అక్కంపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలను సందర్శించి పాఠశాలలో చేపట్టిన పనులను పరిశీలించి, ఆవరణలో మొక్కలు నాటించాలని అధికారులకు సూచించారు. ఫిబ్రవరి ఒకటవ తేదీన ప్రారంభానికి సిద్ధం చేయాలన్నారు. ఆమె వెంట మండల అభివృద్ధి అధికారి వర్కాల మోహన్‌రెడ్డి, స్థానిక సర్పంచ్ కల్లూరి శ్రీనివాస్‌రెడ్డి, మండల విద్యాధికారి తరి రాము, ఆర్అండ్‌బీ డీఈ భాస్కర్, ఏఈ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

విద్యార్థులు శాస్త్రీయ ఆలోచనలవైపు అడుగులేయాలి

ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా అధ్యక్షుడు లక్ష్మీనారాయణ

నవతెలంగాణ-దామరచర్ల



భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నల్లగొండ జిల్లా స్థాయి విద్యా వైజ్ఞానిక శిక్షణ తరగతుల సందర్భంగా దామరచర్ల మండల కేంద్రంలో విద్యార్థులతో బారి ర్యాలీ నిర్వహించి సోమవారం శిక్షణ తరగతులు ప్రారంభ సూచికగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆకారపు నరేష్ ఆవిష్కరణ చేశారు. ఈ శిక్షణ తరగతులకు మాజీ ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు లక్ష్మి నారాయణ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ దేశంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేద, మధ్య తరగతి విద్యార్థుల చదువులలో తీవ్రమైన ఒత్తిడికి గురవుతున్నారు. దేశంలో ఉన్న ప్రభుత్వ యూనివర్సిటీలను అభివృద్ధి చేయకుండా ప్రయివేట్ యూనివర్సిటీలకు రెడ్ కార్పెట్ పరిచి స్వాగతం పలుకుతూ పేద మధ్య తరగతి విద్యార్థులను ఉన్నత చదువులకు దూరం చేయడం కోసం బీజేపీ ప్రభుత్వం కంకణం కట్టుకుందని తెలిపారు. దేశంలో మోడీ ప్రభుత్వం నూతన జాతీయ విద్యా విధానానికి తీసుకోచ్చి విద్యా రంగంలోకి మతోన్మాద భావజాలాన్ని ప్రేరేపిస్తుందని చెప్పారు. విద్యారంగాన్ని కాషాయికరణ చేయాలనే దృఢం సంకల్పంతో ముందుకు సాగుతోందని, దానికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా బలమైన విద్యార్థి ఉద్యమాలు నిర్మించాలని, అందరికీ ఉచిత నిర్బంధ విద్య ఉపాధి వైద్యం కోసం సమర శీల ఉద్యమాలు చేపట్టి దేశంలో బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం కొనసాగించాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర బడ్జెట్ సమావేశాలు జరగబోతున్న సందర్భంగా విద్యా రంగానికి అధిక నిధులు కేటాయించి ప్రభుత్వ విద్యా సంస్థలనూ బలోపేతం చేసేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ దేశంలో అన్ని యూనివర్సిటీలో ఎస్ఎఫ్ఐ గెలుస్తుందంటే ఎస్ఎఫ్ఐ నిరంతరం విద్యార్థుల కోసం పని చేయడం వల్లనే అన్నారు. భవిష్యత్తులో మిరందరు కూడా ఆగ్రా బాగాన నిలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ మండల కార్యదర్శి వినోద్ నాయక్, గిరిజన సంఘం మాజీ జిల్లా అధ్యక్షుడు పాప నాయక్, సీఐటీయూ మండల కార్యదర్శి దయానంద్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్, మిర్యాలగూడ డివిజన్ కార్యదర్శి కోర్ర సైదా నాయక్, జిల్లా సహాయ కార్యదర్శి బుడిగ వేంకటేష్, కోరె రమేష్ బిట్టు రేణుక జగన్ , వధూద్ సమ్మద్ , దామరచర్ల మండల కార్యదర్శి ధీరవత్ వీరన్న, సూర్య ,వేములపల్లి మండల కార్యదర్శి పుట్ట సంపత్, సాయి తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర బడ్జెట్‌లో బీసీలకు రూ.లక్ష కోట్లు కేటాయించాలి

ప్రధానమంత్రికి జాజుల లింగంగౌడ్ లేఖ

నవతెలంగాణ-మిర్యాలగూడ

జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీల అభివృద్ధి,సంక్షేమం కోసం వచ్చే బడ్జెట్లో లక్ష కోట్లు కేటాయించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు సోమవారం ప్రధాని మోదీకి లేఖ పంపినట్లు తెలిపారు. బీసీ వర్గానికి చెందిన మోదీ ప్రధానమంత్రి పదవిలో ఉన్నా...బీసీలకు ఏ విధమైన రాజ్యాంగ ఫలాలు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. 52 శాతానికి పైగా ఉన్న బీసీలకు నిధుల కేటాయింపుల్లో ఎప్పుడూ అన్యాయం జరుగుతూనే ఉంది. గత బడ్జెట్లో బీసీలకు కేవలం 2 వేల కోట్లు మాత్రమే కేటాయించారని, వీటితో బీసీలకు చాక్లెట్లు కూడా రావన్నారు. ఎస్సీ, ఎస్టీల మాదిరిగా బీసీలకు బడ్జెట్ కేటాయింపులు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బంటు వెంకటేశ్వర్లు, జయమ్మ, గుండెబోయిన నాగేశ్వరరావుయాదవ్, ఎర్రబెల్లి దుర్గయ్య, కవిత, దాసరాజ్ జయరాజ్, చేగొండి మురళి యాదవ్, సావిత్రి, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.


అంగన్‌వాడీ కేంద్రాల్లోనే సంపూర్ణ పౌష్టికాహారం

నవతెలంగాణ-పెద్దవూర

అంగన్‌వాడీ కేంద్రాలలోనే సంపూర్ణ పౌష్టికాహారం అందిస్తున్నారని సూపర్ వైజర్ గౌసియాబేగం తెలిపారు. సోమవారం మండలంలోని మల్లవానికుంట తండాలో చలకుర్తి సెక్టార్ అంగనివాడీలకు నిర్వహించిన సమావేశంలో రికార్డులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మూడు నుంచి ఆరేండ్లలోపు ప్రీ-స్కూల్ బాల బాలికల్లో పోషకాహార లోపాలు, రక్తహీనత నివారణకు కేంద్రాలు ఉపకరిస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు నారాయణమ్మ, పద్మ, రమణ, అంజమ్మ, బుచ్చమ్మ నీల, అనసూర్య, శారద, శాంతమ్మ, వరమ్మ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

జంజీరాల వెంకట్ సీపీఐ(ఎం)లో చేరిక

నవతెలంగాణ-నల్లగొండ డెస్క్



సీపీఐ(ఎం) విధానాలకు ఆకర్షితుడై పార్టీలో చేరినట్టు సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున అన్నారు. నల్లగొండ మండలం ఎం.దుప్పలపల్లి గ్రామానికి చెందిన వెంకట్ కు సోమవారం జిల్లా కేంద్రంలోని దొడ్డి కొమరయ్య భవనంలో పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పాలడుగు నాగార్జున మాట్లాడుతూ దేశంలో కార్మిక, కర్షక, సమస్త ప్రజల సమస్యలపై నికరమైన పోరాటాలు నిర్వహిసుంది సీపీఐ(ఎం) అని పేర్కొన్నారు. నేడు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజల సమస్యలు గాలికొదిలి కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తూ దేశ సంపదను లూటీ చేయిస్తుందన్నారు. ప్రభుత్వ ఆస్తులన్నీ ప్రజల పరం కావాలి, కానీ నేడు పెట్టుబడుదారుల, దోపిడీదారుల వశం అవుతున్నాయని తెలిపారు. ప్రభుత్వ విధానాలపై ప్రశ్నిస్తే కేంద్రం ఆంక్షలు విధించడం మానవ హక్కులను హరించడమేనన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి నలపరాజు సైదులు, మండల కమిటీ సభ్యులు నలపరాజు సైదులు, కుడతాల భూపాల్, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల పరిశీలన

నవతెలంగాణ-నార్కట్‌పల్లి




మండల పరిధిలోని గోపలాయిపల్లి గ్రామంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను సోమవారం నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పరిశీలించారు. ఆయన వెంట ఆ గ్రామ సర్పంచ్ గోసుల భద్రాచలం, మాజీ ఎంపీటీసీ మచ్చ ముత్యాలు, లింగయ్య తదితరులున్నారు.

నేటి చిత్రం..

జాతి వైర్యం మరచి

కొండముచ్చు బాతు పిల్లతో దోస్తీ...!



కులాలు మతాలు జాతి వైశ్యామ్యాలతో అహంకారంతో మనుషుల మధ్య పగలు ప్రతీకారాలు కొనసాగుతున్న ఈ తరుణంలో జాతి వైర్యం మరిచి జ్ఞానం లేని జంతువు అయిన కొండముచ్చు బాతు పిల్లతో దోస్తీ చేసి మనుషులను ఆశ్చర్య పరిచిన సంఘటన మండల పరిధిలోని మంద్రా గ్రామంలో సోమవారం చర్చ సాగింది. కొండముచ్చు బాతు పిల్లను అక్కున చేర్చుకొని ప్రేమతో దగ్గర తీసుకోవడం, కావలసిన ఆహారాన్ని తినివించడం మానవ సమాజానికి ప్రేమ, ఐక్యత పై సందేశం ఇస్తుంది. మనుషులు సైతం ఈ మూగ జంతువులతో వైశ్యామ్యాలు వద్దు ప్రేమే ముద్దు అనే సంకేతాన్ని నేర్చుకోవాల్సిన అవసరం ఉంది.

ఎండీ. సాదత్ అలీ (నవతెలంగాణ-నార్కట్ పల్లి)

ప్రజలకు ఉత్తమ సేవలందించాలి

నవతెలంగాణ-నల్లగొండ డెస్క్



ప్రజలకు ఉత్తమమైన సేవలు అందించాలని శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి జిల్లా ఎస్పీని కోరారు. సోమవారం నల్లగొండలోని క్యాంపు కార్యాలయంలో తెలంగాణ శాసన మండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డిని జిల్లా ఎస్పీగా బాధ్యతలు తీసుకున్న అపూర్వరావు మొదటి సారిగా మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సూర్యాపేట
3
మంగళవారం 31 జనవరి 2023



ప్రజలకు దరఖాస్తులపై సమాధానమివ్వాలి

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

పెన్షన్ల కోసం దరఖాస్తు చేసుకునే వారికి తగు సమాధానం చెప్పాలని అదనపు కలెక్టర్ ఎస్.మోహన్‌రావు తెలిపారు.సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రజల నుండి విన్నపాలను స్వీకరించారు.పెన్షన్స్ కోసం దరఖాస్తు చేసుకొనుటకు వచ్చువారికి సంబంధిత అధికారులు తప్పనిసరిగా సమాధానం చెప్పాలని పేర్కొన్నారు. గ్రీవెన్స్‌డేలో వచ్చే విన్నపాల పరిష్కా రానికి వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు.ప్రజావాణి కార్యక్రమానికి 22 దరఖాస్తులు అందజేశామన్నారు.



పాఠశాలలో అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

నవతెలంగాణ-మఠంపల్లి

మండలంలోని అల్లీపురం,అంత్య తండా పాఠశాలలో మనఊరు-మనబడి కార్యక్రమంలో భాగంగా అభివృద్ధి పనులను పూర్తి చేయాలని డీఈఓ అశోక్ అధికారులను ఆదేశించారు.సోమవారం మండలంలోని ఆయా పాఠశాలలో ఆయన ఎంఈఓ పి.చత్యనాయక్‌తో కలిసి పరిశీలించి మాట్లాడారు.అభివృద్ధి పనులు పూర్తయిన వెంటనే వీలైనంత త్వరంలో ప్రారంభిస్తామన్నారు.ఈ కార్యక్ర మంలో ప్రధానోపాధ్యాయులు బి.వేణు గోపాల్, ఎస్‌కె.మస్తాన్, పి.ఉపేందర్, ఉపాధ్యాయులు సైదులు, రమేష్‌రెడ్డి పాల్గొన్నారు.



విద్యార్థులు అన్ని రంగాల్లోనూ రాణించాలి

- వసతి గృహ సంక్షేమ అధికారి వంగపల్లి పద్మ

నవతెలంగాణ-కోదాడరూరల్



విద్యార్థులు వసతి గృహాల్లో ప్రభుత్వం కల్పించే సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని అన్ని రంగాల్లో రాణించాలని ప్రభుత్వ గిరిజన బాలికలవసతి గృహ సంక్షేమాధికారి వంగపల్లి పద్మ అన్నారు.సోమవారం పట్టణంలోని స్థానిక బాలాజీనగర్‌లో గల గిరిజన ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు స్వపరిపాలన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలను బోధించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుజాత, స్వరూప, రెహనా, ప్రమీల, ఉష, సరిత, శిరీష, స్వాతి, రేణుక పాల్గొన్నారు.

రైస్‌మిల్ డ్రైవర్లకు వేతనాలు పెంచాలి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణంలోని పార్‌బాయిల్డ్ రైస్‌మిల్లులో పనిచేస్తున్న డ్రైవర్ల వేతనాలను పెంచాలని, వారి సమస్యలను పరిష్కరించాలని ఐఎన్టీయూసీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఎరగాని నాగన్న టీఆర్‌ఎస్‌కేవీ నియోజకవర్గంలో అధ్యక్షుడు పచ్చిపాల ఉపేందర్,నాయకులు శీతల రోషపతి డిమాండ్ చేశారు. సోమవారం ఐఎన్టీయూసీ డివిజన్ అధ్యక్షుడు బెల్లంకొండ గురువయ్య రైస్‌మిల్లు డ్రైవర్ల అధ్యక్షుడు సైలకంటి జానయ్య,సీహెచ్.సైదులు, కోటేశ్వర్‌రావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో పాల్గొని వారు మాట్లాడారు. రైస్‌మిల్లులో పనిచేస్తున్న డ్రైవర్లతో పాటు కార్మికులందరికీ ప్రభుత్వం ఉచిత ఇన్సూరెన్స్ పథకం ఏర్పాటు చేయాలని కోరారు.జీవిత భద్రత కల్పించాలని,సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కనీసవేతనం రూ.22 వేల ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈఎస్ఐ, డిస్పెన్సరీలలో అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచాలన్నారు.అదేవిధంగా పీఎఫ్ చెల్లింపులు పారదర్శకంగా ఉండాలన్నారు.యజమాన్యం వెంటనే జోక్యం చేసుకొని డ్రైవర్ల వేతనాలను కాలయాపన లేకుండా పెంచి వారి కుటుంబాలకు న్యాయం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో చింతకాయల మల్లయ్య,రాము, మేళ్లచెర్వు ముక్కంటి, గుండెబోయిన శ్రీను, ఎం.వీరబాబు, ప్రగతి వెంకన్న, వి.శ్రీను,కే రాములు,పిచ్చయ్య పాల్గొన్నారు.



నష్టపరిహారం అందించాలని వినతి

నవతెలంగాణ-మునగాల



కాలిపోయిన గడ్డి వాముకు నష్టపరిహారం అందించాలని కోరుతూ సోమవారం సీపీఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో తహసీల్దార్ గుగులోత్ కృష్ణానాయక్‌కు వినతిపత్రం అలందజేశారు.ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మండలంలోని కక్కిరేణి గ్రామానికి చెందిన గడ్డం సైదులు గడ్డివాము ప్రమాదవశాత్తు ఆదివారం రాత్రి కాలిపోయిందన్నారు.పశువుల మేత కోసం సుమారు 10 ఎకరాల గడ్డిని కొనుగోలు చేశాడన్నారు.ఈ ఘటనలో సుమారు రూ.లక్ష వరకు నష్టం వాటిల్లిందన్నారు.వెంటనే బాధితున్ని ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు.అంతకుముందు రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, దేవరం వెంకటరెడ్డి, కౌలు రైతుసంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు షేక్‌సైదా సంఘటనాస్థలాన్ని పరిశీలించారు.ఈ కార్యక్రమంలో గడ్డం సైదులు,బీఆర్‌ఎస్ నాయకులు దేవరం నర్సయ్య పాల్గొన్నారు.

మహిళలు స్వయంసమృద్ధి సాధించాలి

నవతెలంగాణ-కోదాడరూరల్

మహిళలు స్వయం సమృద్ధి సాధించాలని ఎంపీపీ చింత కవితారాధారెడ్డి అన్నారు.నియోజకవర్గ పరిధిలోని స్వయం సహాయకసంఘాల వీబీకే, ఆర్పీలతో క్యాంప్ కార్యాలయంలో స్వయం సహాయక సంఘాలతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు.మహిళలు ఆర్థికాభివృద్ధి దిశగా అడుగులు వేయాలన్నారు.స్వయం సహాయకసంఘాలను బలోపేతం చేయడం ద్వారా గ్రామీణ,పట్టణ ప్రాంతాల్లో స్వయం ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా మహిళలు ముందుకు రావాలన్నారు.సహాయక సంఘాల ద్వారా స్వయం ఉపాధి అవకాశాలు సృష్టించడానికి అవకాశం ఉన్నందున వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ సమావేశంలో ఎమ్మెల్యే బొల్లంమల్లయ్యయాదవ్, కిరణ్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ మహేశ్వరరెడ్డి, పీఏసీఎస్ చైర్మెన్ ఆవుల రామారావు, కౌన్సిలర్లు కల్లూరి పద్మజ పాల్గొన్నారు.



దాతల సహాయం మరువలేనిది

నవతెలంగాణ-చిలుకూరు

మండలంలోని రామాపురం గ్రామంలోని అంబేద్కర్ ప్రాథమికపాఠశాలలో సోమవారం విద్యార్థులకు దాతల సహాయంతో ఉచితంగా టై,బెల్టులు,ఐడీకార్డులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్సై భాస్కర రవి, పాఠశాల హెచ్‌ఎం పిల్లుట్ల రామ్మూర్తి, వైస్‌ఎంపీపీ జనపనేని జానకి కృష్ణారావు, సర్పంచ్ మీసాల గంగా లింగయ్య, ఎస్‌ఎంసీ చైర్మెన్ వేర్పుల రాజేష్, ఉపసర్పంచ్ వేమూరి శ్రీనివాసరావు, తోటి ఉపాధ్యాయులు ధనలక్ష్మి స్నేహలత, గ్రామపెద్దలు పాయలి కోటేశ్వర్‌రావు, గన్నఅశోక్, నలబోలు సత్య నారాయణ, నాగేశ్వర్‌రావు, భాస్కర్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

కుష్టువ్యాధి నిర్మూలన పై అవగాహన

నవతెలంగాణ-తుంగతుర్తి



కుష్టు వ్యాధి నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలపై ప్రజల్లో అవగాహన కల్పించడమే జాతీయ కుష్టు వ్యాధి నివారణ దినోత్సవం యొక్క ముఖ్య ఉద్దేశ్యమని మండల వైద్యాధికారి డాక్టర్ నాగునాయక్ అన్నారు.సోమవారం మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా కుష్టువ్యాధి నిర్మూలన కార్యక్రమం పక్షోత్సవాలను (జనవరి 30 నుండి ఫిబ్రవరి 13 వరకు) వైద్య ఆరోగ్య సిబ్బంది ఆధ్వర్యంలో నిర్వహిస్తామన్నారు.ఈ మేరకు తుంగతుర్తి మెయిన్‌రోడ్డులోని మహాత్మాగాంధీ విగ్రహం వద్ద జూనియర్ కళాశాల విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు.కుష్టివ్యాధిపై అవగాహన కల్పిస్తూ ప్రతిజ్ఞ నిర్వహించారు.రాగి రంగు,ఎరుపు రంగు,స్పర్శ లేని మచ్చలు ఉన్న వారిని ఆరోగ్య కేంద్రంలో పరీక్షలు నిర్వహించి మందులు అందజేస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ సురేష్‌కుమార్, హెచ్‌ఈఓ సముద్రాలసూరి, హెల్త్‌అసిస్టెంట్లు గాజుల సోమయ్య ,భారతి, యాదగిరి, చారి, నవీన్‌కుమార్, నాగరాజు, కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ పుల్లయ్య, ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్ గణేష్, మధుకర్, స్రవంతి, వాసవిక్లబ్ నుండి తాటికొండసీతయ్య, ఓరుగంటిసత్యనారాయణ, బండారు దయాకర్, ఈగనాగన్న, తల్లాడ భిక్షం, సంతోష్, సురేఖ,వీణ, స్రవంతి, సూర్యకళ, పద్మ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మహాదీక్షకు తరలిన అనాథపిల్లలు

నవతెలంగాణ-ఆత్మకూర్‌ఎస్



నేడు హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద జరిగే అనాథల అరిగోస మహాదీక్షకు ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు ములకలపల్లి రవిమాదిగ ఆధ్వర్యంలో సోమవారం అనాథపిల్లలు తరలివెళ్లారు.ఈ సందర్భంగా ములకలపల్లి రవిమాదిగ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో తల్లి దండ్రులు లేని పిల్లలు వేలాదిమంది ఉన్నారన్నారు. వారి యొక్క పరిస్థితి అగమ్య గోచరంగా ఉందని, వెంటనే వారిని ఆదుకోవాలనికోరారు.వారికి ప్రత్యేకమైన రిజర్వేషన్లు వసతులు కల్పించాలని కోరారు.గతంలో సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీలు అమలు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండలకన్వీనర్ మేడి కృష్ణమాదిగ, నాయకులు కనుకుంట్ల వెంకన్నమాదిగ, ములకలపల్లి మల్లేష్‌మాదిగ, అనాథలు బొడ్డు నాగబాబు, బానోత్ బాబుల్, బానోత్ సంతోష్,నిధిశ్రీ, భూమిశ్రీ, వినోద్‌కుమార్, ములకలపల్లి వెన్నెల, మేఘన పాల్గొన్నారు.

లింగమంతుల స్వామి విగ్రహ ప్రతిష్ఠను ఘనంగా నిర్వహిస్తున్నాం

- ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్

నవతెలంగాణ-కోదాడరూరల్



లింగమంతుల స్వామి విగ్రహ ప్రతిష్ఠను ఘనంగా నిర్వహిస్తున్నామని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. సోమవారం వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య అంగరంగ వైభవంగా పట్టణంలోని అనంతగిరిరోడ్ గుట్టపైన లింగ మంతుల స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం మొదటిరోజు పూజా కార్యక్రమాలు ఘనంగా ప్రారంభ మయ్యాయి.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే దంపతులు, ప్రజాప్రతినిధులు,అధికారులు, కౌన్సిలర్లు, బీఆర్‌ఎస్ నాయకులు, యాదవ సంఘం నాయకులు, కులపెద్దలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పులిందర్‌రెడ్డి ఆశయాలు సాధిద్దాం

నవతెలంగాణ-కోదాడరూరల్



పులేందర్‌రెడ్డి ఆశయాలను సాధిద్దామని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మేదరమట్ల వెంకటేశ్వరరావు అన్నారు. సోమవారం పట్టణంలోని ఆ పార్టీ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో జూలకంటి పులిందర్‌రెడ్డి పదోతి వర్ధంతి నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునగాల మండలం నర్సింహులగూడెం గ్రామంలో పులిందర్‌రెడ్డి సీపీఐ(ఎం) సర్పంచ్‌గా, ఎస్‌ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షుడిగా పనిచేస్తూ ఆ గ్రామంలో మండలంలో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రజా సమస్యల పైన అనునిత్యం ఉద్యమాలు చేసేవారన్నారు.ప్రజాఉద్యమంలో పనిచేస్తున్న పులిందర్‌రెడ్డిని నాటి కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో కాంగ్రెస్ గూండాలు దారి కాచి కోదాడ సమీపంలో అతి దారుణంగా కత్తులు, గొడ్డలితో నరికి చంపారన్నారు.ఆయన్ను చంపినా ఆశయాన్ని మాత్రం చంపలేరన్నారు.ఎర్రజెండా కమ్యూనిస్టు పార్టీ పేదల కోసం పేద ప్రజల కోసం అనునిత్యం పోరాటం చేస్తుందన్నారు.ఆ తరుణంలో ఆ పోరాటంలో అనేకమంది అమరులైన చరిత్ర కమ్యూనిస్టు పార్టీకి దక్కిందన్నారు.ఈకార్యక్రమంలో ఆ పార్టీ పట్టణ కార్యదర్శి మిట్టగనుపులముత్యాలు, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దేవరంవెంకటరెడ్డి,కౌలుదారులసంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు షేక్‌సైదా, టౌన్ సభ్యులు శ్రీను, ఏసోబు, కొండయ్య ఉపేందర్, వెంకన్న, శరబంధరెడ్డి, సైదులు, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.



విద్యుత్ సరఫరాలో కోతల ఎత్తివేయాలని వినతి

నవతెలంగాణ-నూతనకల్

వ్యవసాయరంగానికి విద్యుత్ సరఫరాలో కోతలు ఎత్తివేసి రోజుకు 12 గంటలు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలని తెలంగాణ రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షులు కందాల శంకర్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం మండలకేంద్రంలోని విద్యుత్ సబ్‌స్టేషన్‌లో లైన్ ఇన్‌స్పెక్టర్ తొట్ల వెంకన్నకు వినతిపత్రం అందజేశారు.రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయరంగానికి 24 గంటల ఉచిత కరెంటు ఇస్తుందని గొప్పలు చెప్పుకోవడం కాదు అమలు చేయడంలో నిరూపించాలని సవాల్ చేశారు.కరెంటు పోతుందో.. ఎప్పుడు వస్తుందోనని మోటర్లు నడవక రైతులు అనేక ఇబ్బందులు పడుతూ పగలు రాత్రి కష్టపడుతున్నారన్నారు.సరైన సమయపాలన పాటిస్తూ నిరంతరాయంగా విద్యుత్‌ను సరఫరా చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో రైతుసంఘం మండలకార్యదర్శి కూసుసైదులు,నాయకులు బాలగాని సోమయ్య, సామవెంకట్‌రెడ్డి,బత్తుల తిరుమలేష్, ఉప్పుల రమేష్,బోనగిరి మల్లయ్య, జటంగి లింగయ్య, ఎర్ర ఉప్పల్‌రెడ్డి, పొన్నం అబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.



భూమి పట్టా రావడంతో ఆనందం వ్యక్తం చేసిన సోమయ్య

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి లో తన రెండు ఎకరాల భూమిలో వ్యవసాయం సాగు చేసుకుంటున్న సోమయ్య భూమికి పట్టా పుస్తకం రాకపోవడంతో, అట్టి వివరాలతో కూడిన దరఖాస్తును సోమవారం కలెక్టరేట్‌లో జరిగే ప్రజావాణి కార్యక్రమంలో సోమయ్య దరఖాస్తు చేసుకున్నాడు, మండల కార్యాలయంలో ఎన్నిసార్లు తెలిపినా పని జరగలేదని ప్రజావాణిలో దరఖాస్తు చేసుకున్న వెంటనే కలెక్టర్ విచారణ జరిపి తనకు తెలంగాణ ప్రభుత్వ పట్టా పుస్తకాన్ని అందజేశారని తన సంతోషాన్ని వెలబుచ్చారు.ప్రజావాణిలో జలగం సోమయ్య వచ్చి అదనపు కలెక్టర్, జిల్లా అధికారులకు మిఠాయిలు పంచిపెట్టాడు. ప్రజల సమస్యలకు ప్రతి సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం ఎంతో ఉపయోగకరంగా ఉందని సంతోషం వ్యక్తం చేశాడు.

కృష్ణాజలాలలో న్యాయమైన వాటా సాధనకు ఉద్యమిస్తాం

నవతెలంగాణ-సూర్యాపేట

కృష్ణాజలాల్లో న్యాయమైన వాటా సాధనకోసం ఉద్యమం తీవ్రం చేస్తామని తెలంగాణ జనసమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, సూర్యాపేట నియోజకవర్గ ఇన్‌చార్జి కుంట్ల ధర్మార్జున్ అన్నారు.కృష్ణాజలాల్లో తెలంగాణ వాటా సాధన కోసం,తెలంగాణ విభజన హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ సోమవారం గాంధీ వర్ధంతిని పురస్కరించుకుని ఢిల్లీ జంతర్‌మంతర్ వద్ద తెలంగాణ జనసమితి రాష్ట్ర అధ్యక్షుడు కోదండరాం నాయకత్వంలో చేపట్టిన మౌనదీక్ష అనంతరం ఆయన మాట్లాడారు.కేసీఆర్‌కు రాష్ట్ర ప్రయోజనాల కంటే రాజకీయప్రయోజనాలే ప్రధానంగా తయారయ్యాయని విమర్శించారు. తెలంగాణ జనసామితి పార్టీ మాత్రమే తెలంగాణ ప్రయోజనాల కోసం నిలబడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో సూర్యాపేట నుండి జిల్లా అధ్యక్షులు మాండ్రమల్లయ్య,నారబోయిన కిరణ్, వినయ్‌గౌడ్, నాయక్, సూర్యనారాయణ, యాకుబ్‌రెడ్డి, మట్ట నగేష్, బచ్చలకూరి గోపి, నెమ్మాది భిక్షం, ఖలీల్, భిక్షం, రంగా తదితరులు పాల్గొన్నారు.

In the Court of The Junior Civil Judge at Nalgonda

O.S.No. 260 of 2017

Between:
M/s. Mahindra Rural Housing Finance Company Ltd.
Rep. by its POA Holder Namulla Nagaraju.
...Plaintiff.

And

Paladugu Srinaiah and another.
...Defendants.

To,
1. Paladugu Srinaiah S/o Venkaiah, Aged: 28 years, Occ: Agriculture.
2. Paladugu Mangamma W/o Srinaiah, Aged: 25 years, Occ: Agriculture.
Both are R/o Palem Village of Nakrekal Mandal, Nalgonda District.

తనఖా ఆస్తి విక్రయించుట ద్వారా రూ.48,772.00 సొమ్ము వసూలు చేయుట కొరకు వాది పైన తెలిపిన దావా దాఖలు పరిచినారని నోటీసు ఇవ్వటమైనది. ప్రతివాదులకు విరుద్ధంగా దావా షెడ్యూలు నందు మరింత ప్రత్యేకంగా ప్రస్తావించుటమైనది. సదరు కేసు మీ హాజరు కొరకు 08-02-2023 నకు వాయిదా అయ్యి ఉన్నది. కనుక, మీరు స్వయంగా లేదా అడ్వకేట్ ద్వారా గౌరవ న్యాయస్థానం సమక్షం నకు 08-02-2023 ఉ.గం.10.30 లకు తప్పక హాజరు కావలసినదిగా ఈ నోటీసు ఇవ్వటమైనది, అట్లు హాజరు కానిచో ఈ విషయం పైన చట్ట ప్రకారం మీకు వ్యతిరేకంగా తీర్పు చెప్పబడుతుంది.

(గౌరవనీయ న్యాయస్థానం ఉత్తర్వులు ప్రకారం)

MEREDDY NARSIMHA REDDY
Advocate, H.No.4-10-750/1,
Siddhartha Colony,
DVK Road, Nalgonda-508001

ఆర్యవైశ్యసంఘం ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ వర్థంతి

నవతెలంగాణ పాలకవీడు

మండలకేంద్రంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో సోమవారం మహాత్మాగాంధీ వర్థంతి నిర్వహించారు.ఆయన చూపిన సత్యం-అహింసా మార్గంలో దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిందని కొనియాడారు. ప్రతి విద్యార్థి గాంధీ చరిత్రను తెలుసుకోవాలని సూచించారు.ఆయన విగ్రహానికి పూల మాలలేసి నివాళులర్పించారు.రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు.అనంతరం ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు పరీక్షా సామగ్రి అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల ప్రధాన కార్యదర్శి జనుంపల్లి వెంకటేశ్వర్లు, కోశాధికారి గజవెల్లి నర్సింహారావు, గ్రామ అధ్యక్షుడు యాదా ధనుంజయ, గరిణె వెంకటేశ్వర్లు, వరగాని కాంతారావు, సత్యనారాయణ, సామల శేఖర్, పోలిశెట్టిఅంకయ్య, కందిబండ శ్రీనివాస్ పాల్గొన్నారు.

బొడ్రాయి ప్రతిష్ఠ అనేది మహాలక్ష్మీ అంశ

- తండాలను పంచాయతీలుగా చేసిన ఘనత కేసీఆర్‌దే
- బీఆర్‌ఎస్‌హయాంలోనే ఆలయాలకు పునర్వైభవం
- రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-చివ్వెంల



బొడ్రాయి ప్రతిష్ఠ అనేది మహాలక్ష్మీ అంశ అని, బీఆర్‌ఎస్ ప్రభుత్వ పాలనలో ఆలయాలకు పునర్వైభవం వచ్చిందని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు.సోమవారం మండలపరిధిలోని మున్యానాయక్‌తండాతో పాటు పంచాయతీపరిధిలోని దేవ్లాతండా,పీక్లాతండాలలో కన్నుల పండుగగా సాగుతున్న బొడ్రాయి, కోదండరామాలయం, అంజనేయ స్వామి విగ్రహప్రతిష్ఠామహోత్సవంలో దేవతామూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం మాట్లాడుతూ బొడ్రాయి ప్రతిష్ఠామహోత్సవం అనేది మహాలక్ష్మీ అంశ అన్నారు. బొడ్రాయి అనేది గ్రామ దేవతలకు ప్రతినిధి అన్నారు.ఊరి భౌగోళిక పరిమాణం, ఊరి నిర్మాణం పైన ప్రజలందరికీ అవగాహన కల్పించడం కోసమే ఈ పండుగ చేస్తారని అంటారన్నారు.ప్రతిఒక్కరూ తమ మత ఆచారాలకు అనుగుణంగా దైవచింతనను కలిగి ఉండాలన్నారు.తద్వారా మానసికప్రశాంతత చేకూరు తుందన్నారు.అందులో భాగంగానే ఆడపడుచులను సైతం పిలుస్తారని...ఊరిలోని వారంతా కలిసి ఐక్యమత్యంగా ఉండాలన్నారు.ఊరి బాగు కోసం ప్రతిఒక్కరూ ఆలోచించాలనేది దీని వెనక ఉన్న ప్రధాన ఆంతర్యమన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ కుమారి బాబూనాయక్, జెడ్పీటీసీ సంజీవనాయక్, వైస్‌ఎంపీపీ జీవన్‌రెడ్డి, రౌతునర్సింహారావు, బీఆర్‌ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై.వీ, రాష్ట్ర నాయకులు ఉప్పల ఆనంద్, మున్యానాయక్‌తండా సర్పంచ్ బికారు,ఎంపీటీసీ సుశీలసాగర్, టీఆర్‌ఎస్వీ నాయకులు బాలాజీనాయక్ పాల్గొన్నారు.

స్వాతంత్ర్యం కోసం సర్వం అప్పగించిన మహనీయులు



నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

దేశ స్వాతంత్ర్యం కోసం సర్వస్వం త్యాగంచేసి పోరాడి అసువులు బాసిన ఎందరో మహానుభావుల పుణ్య ఫలంగా మనం నేడు స్వేచ్ఛా వాయువులు పీల్చు కోగలు గుతున్నామని, ఈ సందర్భంగా వారి చిరస్మరణీయమైన సేవలు స్మరించుకొని వారి ఆశలు, ఆశయాలకనుగుణంగా ముందుకు సాగాలని అదనపు కలెక్టర్ మోహన్‌రావు పిలుపునిచ్చారు.జాతిపిత మహాతాగాంధీ వర్ధంతి సందర్భంగా సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఆయన మాట్లాడారు.సహాయ నిరాకరణ, సత్యాగ్రహమనే ఆయుధాలతో అహింసామార్గంలో స్వాతంత్ర్యం కోసం పోరాటం చేసిన యోధుడు మహాత్మాగాంధీ అన్నారు. ఆయన వర్ధంతి సందర్భంగా స్వాతంత్ర్యసంగ్రామంలో దేశం కోసం ప్రాణాలర్పించిన అమరవీరులసేవలు, త్యాగాలను స్మరించుకొని రెండు నిమిషాల పాటు మౌనం పాటించుటకు ప్రతిఏడాది సంస్మరణ దినోత్సవాన్ని దేశమంతటా జరుపుకుంటున్నామన్నారు.ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏఓ శ్రీదేవి, జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

డాక్టర్ సతీష్‌కు వైద్యసేవారత్నం అవార్డు

నవతెలంగాణ-సూర్యాపేట



జిల్లాకేంద్రానికి చెందిన ప్రముఖ ఫిజియోథెరపిస్టు డాక్టర్ సతీష్‌కు వైద్యసేవారత్నం అవార్డు దక్కింది. పదేండ్లుగా ఎంతో మంది అనారోగ్యానికి గురైన వారికి,వికలాంగులకు తన ఫిజియోథెరఫీ సేవలతో ఆరోగ్యవంతులుగా చేసినందుకు హైదరాబాద్‌కు చెందిన ఎల్డర్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్, స్టేట్ ఫిజియోథెరఫీ వెల్ఫేర్ అసోసియేషన్ వారు సతీష్ సేవలను గుర్తించి అవార్డుకు ఎంపిక చేశారు.సికింద్రాబాద్ పారాడైస్ సర్కిల్‌లో కిమ్స్,సన్‌షైన్ హాస్పిటల్ వారు సంయుక్తంగా ఆదివారం రాత్రి నిర్వహించిన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల మాజీ చైర్మెన్ జస్టిస్ జీ.చంద్రయ్య, హైకోర్టు జడ్జి ఎ.రాజశేఖర్‌రెడ్డి చేతుల మీదుగా అవార్డును అందుకున్నట్లు ఆయన తెలిపారు.వారితో పాటు డాక్టర్లు మందడి కృష్ణారెడ్డి, గురువారెడ్డి, ఆవులప్ప, అంబదాస్, చిట్టిబాబు, కిషోర్‌కుమార్, సూర్యనారాయణ, అమితా మురళీధర్, యమున, సురేఖ మీనాక్షి తదితరులు పూలమాలలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా సతీష్‌కు వైద్య రత్న అవార్డు రావడం పట్ల పలువురు డాక్టర్లు, మిత్రులు, బంధువులు ఆయన్ను అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు.

సమాచారహక్కు చట్టంపై అవగాహన తప్పనిసరి



నవతెలంగాణ-కోదాడరూరల్

సమాచారహక్కు చట్టంపై ప్రతి ఒక్కరికి అవగాహన తప్పనిసరి అని డీఎస్పీ వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని సమాచారహక్కు చట్టం కార్యాలయంలో నియోజకవర్గ సమాచార హక్కు వికాస సమితి ఆధ్వర్యంలో ప్రజల్లో అవగాహన కల్పించేందుకు రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను జిల్లా అధ్యక్షులు గుంటకండ్ల ముకుందరెడ్డితో కలిసి ఆయన ఆవిష్కరించి మాట్లాడారు.సమాచారహక్కు చట్టం ద్వారా ప్రతి పౌరుడు ఏ శాఖలో నైనా సమాచారం తెలుసు కోవచ్చున్నారు.ఈ చట్టాన్ని దుర్వినియోగం చేయకుండా సద్వినియోగం చేసుకోవాలన్నారు. చట్టాన్ని అడ్డం పెట్టుకొని బెదిరింపు ధోరణులకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ చట్టం ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటుందన్నారు.అనంతరం డీఎస్పీని శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గుంటకండ్ల ముకుందారెడ్డి, ప్రధానకార్యదర్శి చేకూరిశివ, నియోజకవర్గ అధ్యక్షులు పగిడిపల్లి ఏసుపాదం, జిల్లా కార్యదర్శి కిన్నెర ఉపేందర్‌రావు, కాసర్లరాజశేఖర్, సూర్యాపేట నియోజకవర్గఅధ్యక్షులు దండావెంకటరెడ్డి, పట్టణ ఉపాధ్యక్షులు కర్ల కాంతారావు, వేనేపల్లి యాదగిరిరావు, మునగాల మండల అధ్యక్షులు గురుస్వామి, ఎస్‌కె.బాజీ, కొండయ్య, మాతంగి శ్రీను, ఎండి బాలేసాబ్ పాల్గొన్నారు.

మాలిపురంలో బొడ్రాయి ప్రథమ వార్షికోత్సవం

నవతెలంగాణ-తిరుమలగిరి

మున్సిపాలిటీపరిధిలోని మాలిపురం లో బొడ్రాయి ప్రథమ వార్షికోత్సవ పండుగ సందర్భంగా సోమవారం ఉదయం గణపతిపూజ, పుణ్యాహవాచనం, మంటపారాధన, కంకణధారణహోమం, పూర్ణాహుతి, అమ్మవారికి కళాభిషేకం వంటి పూజ కార్యక్రమంలో పాల్గొని శీతలదేవిబొడ్రాయిపై జలాభిషేకం కార్యక్రమానికి మున్సిపల్ చైర్‌పర్సన్ రజినిరాజశేఖర్ హాజరై ప్రత్యేకపూజలు చేశారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కుదురుపాక శ్రీలత రాములు, కేసిడి సరళయాదవరెడ్డి, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన



నవతెలంగాణ -తుర్కపల్లి

మండలంలోని దత్తయిపల్లి గ్రామంలో రూ.10లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణానికి సోమవారం ఎంపీపీ భూక్య సుశీల రవీందర్ నాయక్,పీఎస్ సీఎస్ చైర్మెన్ సింగిరెడ్డి నర్సింహా రెడ్డి, ఎంపీటీసీ గిద్దె కరుణాకర్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కొండం రఘురాములు, గ్రామ శాఖ అధ్యక్షుడు మాధవరం కృష్ణ ,బీఆర్ఎస్ నాయకులు గుండ సత్యనారాయణ, ముచ్చు రమేష్, గుండా ప్రభాకర్ ,జేరిపోతుల మాతయ్య తదితరులు పాల్గొన్నారు.

ఐలయ్యకు సన్మానం

నవతెలంగాణ- ఆలేరురూరల్



మండలంలోని కొల్లూరు గ్రామానికి చెందిన పాల సెంటర్ మాజీ చైర్మెన్ గాజుల దశరథ సోమవారం టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్యను వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ప్రసాదం పెట్టి దేవుడి ఫోటో బహుకరించారు. అనంతరం శాలువాతో ఘనంగా సన్మానించారు.

మట్టిని బుక్కుతున్నారు..

- చెలరేగిపోతున్న మట్టి మాఫియా
- రెండు, మూడు ఏండ్లుగా వెయ్యి ట్రిప్పులకు పైగా తరలింపు
- ఫిర్యాదు చేసిన వారిపై దాడులు

యాదాద్రి భువనగిరి జిల్లాలో మట్టిమాఫియా చెలరేగిపోతున్నది. రాష్ట్ర రాజధానికి కేవలం 50 కిలోమీటర్ల దూరం ఉండడంతో ఇక్కడ తయారు చేసే ప్రతి వస్తువూ హైదరాబాదుకు వెళుతోంది. ప్రస్తుతం ఇటుక బట్టీల వ్యాపారులు యథేచ్ఛగా మట్టిని అక్రమంగా తరలిస్తూ సంబంధిత ప్రజాప్రతినిధులు, అధికారులకు డబ్బులు ముట్టజెబుతున్నారు. లక్షల్లో సంపాదన ఆర్జిస్తున్నారు. ఫిర్యాదులు చేసిన వారిపై ఇసుక వ్యాపారులు దాడులకు పాల్పడుతున్నారు.

నవతెలంగాణ -భువనగిరిరూరల్

భువనగిరి మండలంలో గౌస్‌నగర్, సూరేపల్లి, నమాత్‌పల్లి, ముత్తిరెడ్డి గూడెంతో పాటు పలు గ్రామాల్లో ఇటికబట్టీలను నిర్వహిస్తున్నారు. తయారైన ఇటుకలు హైదరాబాద్‌తోపాటు ఇతరప్రాంతాలకు తరలిస్తున్నారు. ఇటుకల తయారీకి మట్టిని ఎలాంటి అనుమతులూ లేకుండా అక్రమంగా తరలిస్తూ లక్షలు సంపాదిస్తున్నారు. ఇటుక బట్టీలు తయారు చేయడానికి ముఖ్యంగా ఎర్ర మట్టి, బంకమట్టి అవసరం అవుతుంది. ఎర్ర మట్టి కోసం గ్రామాలలోని చెరువులు, కుంటల్లో మట్టిని తీసుకోవడానికి సర్పంచులతో లాలూచీ పడుతుంటారు. అధికారులకు అందిన కాడికి ముట్ట చెబుతారు.

రెండు, మూడు ఏండ్లుగా 1000 ట్రిప్పుల తరలింపు



భువనగిరి మండలంలోని గౌస్ నగర్ గ్రామంలో రెండుమూడేండ్లుగా సుమారు వెయ్యి ట్రిప్పుల ఎర్రమట్టిని ఇటుక బట్టీల వ్యాపారులు తరలించినట్లు సమాచారం. ఒక ట్రిప్పు మట్టికి 200చొప్పున ట్రిప్పులకు రెండు లక్షల రూపాయలను సర్పంచ్ అనాధికారికంగా డబ్బులు తీసుకున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఈ విషయంపై గతంలో జిల్లా కలెక్టర్‌కు, తహసీల్దార్‌కు ఫిర్యాదులు సైతం చేశారు. అయినప్పటికీ స్పందనలేదని గ్రామస్తులు పేర్కొంటున్నారు.

ఫిర్యాదు చేసిన వారిపై దాడులు...

చెరువులు కుంటలలో అక్రమంగా మట్టిని తరలిస్తున్నప్పుడు గ్రామంలో ఎవరైనా అధికారులకు ఫిర్యాదు చేసిన సమాచారం అందించిన వారిపై దాడులకు దిగబడుతున్నారు. ముఖ్యంగా వారికి సంబంధించిన వ్యక్తిగత పంచాయతీలు భూతగాదాలు సృష్టించే ప్రయత్నం చేస్తున్నారు. సెప్టెంబర్ నెలలో మట్టి అక్రమ తరలింపు పై తహసీల్దార్ కు ఫిర్యాదు చేసినా స్పందించలేదని ఫిర్యాదుదారులు వాపోయారు. ఇప్పటికైనా అధికారులు మట్టి మాఫియా పై చర్యలు తీసుకుంటారో లేదో వేచి చూడాల్సిందే..

అక్రమ మట్టిని అడ్డుకోవాలి
సీపీఐ(ఎం) మండల కార్యదర్శి దయ్యాల నరసింహ

ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతి ఇవ్వకుండా చెరువులు ,కుంటలలో అక్రమంగా మట్టిని తరలించడాన్ని అడ్డుకోవాలి ఫిర్యాదులు చేసినా అధికారులు స్పందించడంలేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మట్టి మాఫియా పై కఠిన చర్యలు తీసుకోవాలి

మట్టి డబ్బులను గ్రామపంచాయతీ అకౌంట్లో జమ చేయాలి మాజీ ఉపసర్పంచ్ పాక వెంకటేశ్ యాదవ్

రెండు మూడు ఏండ్ల కాలంలో గౌస్ నగర్‌లో సుమారు 1000 ట్రిప్పులకు పైగా మట్టిని ఇటుకబట్టీలకు తరలించారు. ఆ డబ్బులను వెంటనే గ్రామపంచాయతీ అకౌంట్లో జమ చేయాలి. అక్రమంగా మట్టిని తరలిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

అక్రమంగా తరలిస్తే చర్యలు తీసుకుంటాం
తహసీల్దార్ వెంకటరెడ్డి

చెరువులు,కుంటల నుండి ఎవరూ మట్టిని తరలించడానికి వీలు లేదు. మట్టిని తరలించాలంటే మైనింగ్ శాఖ నుండి పరిమిషన్ తీసుకోవాలి. రుసుం చెల్లించి పరిమిషన్ ఇచ్చిన తర్వాతనే మట్టిని తీసుకెళ్లాలి. ఈ విషయంపై విచారణ చేపట్టాలని మైనింగ్ శాఖకు లెటర్ రాస్తాం.

వికలాంగులకు బడ్జెట్‌లో.. 5శాతం నిధులు కేటాయించాలి

- ఆసరాపింఛన్ల ఆదాయ పరిమితి విధించే జీవో 17ను రద్దు చేయాలి
- ఎన్‌పీఆర్‌డీ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ప్రకాశ్, ఉపేందర్

నవతెలంగాణ- భువనగిరిరూరల్



రాష్ట్ర బడ్జెట్లో వికలాంగుల సంక్షేమం కోసం 5 శాతం నిధులు కేటాయించాలని, ఆసరా పెన్షన్లకు మంజూరుకు ఆదాయ పరిమితి విధించే జీవో 17ను వెంటనే రద్దు చేయకుంటే ఉద్యమం ఉధృతం చేస్తామని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా అధ్యక్ష , కార్యదర్శులు సురుపంగ ప్రకాష్ , వనం ఉపేందర్ హెచ్చరించారు. రాష్ట్ర కమిటీ పిలుపు మెరకు యాదాద్రి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట సోమవారం ధర్నా నిర్వహించి, ఏఓకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గత ఎనిమిది సంవత్సరాలుగా ప్రవేశపెట్టిన బడ్జెట్లలో వికలాంగుల సంక్షేమం కోసం నిధులు కేటాయించడం లేదన్నారు.2021-22ఆర్థిక సంవత్సరంలో రూ.89 కోట్లు మాత్రమే నిధులు కేటాయించారని అన్నారు. ఈ నిధులతో వికలాంగులు ఏవిధంగా అభివృద్ధి చెందుతారని ప్రశ్నించారు. ధరల పెరుగుదలకు అనుగుణంగా పెన్షన్ 10 వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి బొల్లేపల్లి స్వామి, మహిళా కన్వీనర్ కొత్త లలిత, జిల్లా సహాయ కార్యదర్శి కాటేపల్లి రజిత, జిల్లా నాయకులు కేతావత్ మురళి, అనసూయ, కొండాపురం మనోహర, కటక మోజు అంజన్ శ్రీ , బాలరాజు, అంజయ్య, యాదగిరి, జోకు స్వామి గోపి, ఇంజ పద్మ, కొమ్ము యాదగిరి పాల్గొన్నారు.

స్వచ్ఛంద సంస్థలు, దాతలు సహకారాన్ని అందించాలి

- కలెక్టర్ పమేలా సత్పతి

నవతెలంగాణ -భువనగిరిరూరల్



ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలలో పారిశ్రామికవేత్తలు, స్వచ్ఛంద సంస్థలు, దాతలు తమ వంతు సహకారాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి కోరారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో 'దివిస్ లేబరేటరీ లిమిటెడ్ చౌటుప్పల్' వారు జిల్లాలో 14 మండలాలకు సంబంధించిన 484 ప్రభుత్వ పాఠశాలలకు 511 ఆర్ఓ వాటర్ యూనిట్స్, 38,823 స్టెయిన్ లెస్ స్టీల్ వాటర్ బాటిల్స్ అందచేసే కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మొత్తం 7 కోట్లా 5 లక్షలా 24 వేల విలువ గల ఆర్ఓ వాటర్ యూనిట్స్, స్టెయిన్ లెస్ స్టీల్ వాటర్ బాటిల్స్ దివిస్ లేబరేటరీస్ లిమిటెడ్, చౌటుప్పల్ వారు ప్రభుత్వ పాఠశాలలకు అందచేయడం అభినందనీయమని, సమాజంలో ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలలో పారిశ్రామికవేత్తలు, స్వచ్ఛంద సంస్థలు, దాతలు ముందుండాలని, తమ వంతు సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల అధికారి శ్రీలక్ష్మి, దివీస్ లేబరీటరీస్ లిమిటెడ్ జనరల్ మేనేజరు పెండ్యాల సుధాకర్, మండల విద్యా శాఖ అధికారులు కృష్ణ, శ్రీధర్, నాగవర్ధన్ రెడ్డి, దివీస్ లైజనింగ్ ఆఫీసర్ బికెకె.చౌదరి, సిఎస్ ఆర్ ఇన్ ఛార్జీ వల్లూరి వెంకటరాజు, సాయికృష్ణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రెండు నిమిషాలు మౌనం పాటించిన కలెక్టర్

జాతిపిత మహాత్మా గాంధీ వర్థంతి సందర్భంగా అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో సోమవారం రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతి పురస్కరించుకొని స్వాతంత్ర్యంకోసం పోరాడి అసువులు బాసిన త్యాగమూర్తుల బలిదానాల గుర్తుగా అమర వీరుల సంస్మరణ దినం సందర్భంగా మౌనం పాటించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టరు దీపక్ తివారీ, జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టరు డి.శ్రీనివాసరెడ్డి, కలెక్టరేట్ పరిపాలన అధికారి ఎం.నాగేశ్వరాచారి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

రాష్ట్ర బడ్జెట్ లో విద్యారంగానికి 30శాతం నిధులు కేటాయించాలి

నవతెలంగాణ - భువనగిరి



రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగానికి 30శాతం నిధులు కేటాయించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వనం రాజు అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సుందరయ్య భవన్ లో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు బుర్రు అనిల్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో స్కాలర్ షిప్స్, ఫీజురీయింబర్స్‌మెంట్ రూ. 4వేల కోట్లు బకాయిలు ఉన్నాయన్నారు. విద్యార్థులు స్కాలర్షిప్ రాక చాలా ఇబ్బందులు పడుతున్నారనిన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగానికి సరిపడా నిధులు కేటాయించకుండా ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేస్తున్నాయని అన్నారు. అదేవిధంగా కొఠారి కమిషన్ ఇచ్చిన కేంద్ర బడ్జెట్లో 10శాతం, రాష్ట్ర బడ్జెట్లో 30శాతం నిధులు కేటాయించాలని చేసిన సిఫారసులను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఆ సంఘంజిల్లా ఉపాధ్యక్షులు పల్లె శివ,సహాయ కార్యదర్శి లు చింతల శివ, కాసుల నరేష్ జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు,జిల్లా కమిటీ సభ్యులు బర్రె రాజు,మేకల జలందర్, ఈర్ల రాహుల్ పాల్గొన్నారు.

యాదాద్రి దేవస్థానంలో యువతకు ఉద్యోగ అవకాశాలు కలిపించాలి

- డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్

నవతెలంగాణ -యాదగిరిగుట్ట



యాదాద్రి దేవస్థానంలో స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్ అన్నారు. సోమవారం పట్టణ కేంద్రంలో ఆ సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చెందుతున్న యాదాద్రి దేవస్థానంలో స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు లేకపోవడం దేవాలయం పైన ఉన్న ఉద్యోగాలను కాంట్రాక్ట్ పేరుతో అమ్మడం, ఉద్యోగాల కల్పనలో దేవాలయ ఈవో ,స్థానిక శాసనసభ్యులు పక్షపాతం వహించడం దారుణమన్నారు. స్థానికంగా అభివృద్ధి అవుతున్న దేవాలయంలో స్థానిక యువతకు ఉద్యోగాలు లేక ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్లి ఉద్యోగాలు చేసే పరిస్థితి వస్తుందని ఒకవైపు యాదాద్రి దేవస్థానం అభివృద్ధి అవుతున్న మరోవైపు దేవస్థాన పరిధిలో నిరుద్యోగం కూడా పెరుగుతుందని దేవాలయ అభివృద్ధి కోసం అనేకమంది భూములు త్యాగం చేశారు, ఉపాధిని కూడా త్యాగం చేశారు, అలాంటివారికి దేవస్థానంలో ఏదైనా ఒక ఉద్యోగం ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ నాయకులు కోనాపురం ప్రవీణ్, గ్యాదపాక వెంకటేష్, నరసింహ, పాండు తదితరులు పాల్గొన్నారు.

రాములు మృతి పట్ల సంతాపం

నవతెలంగాణ -ఆలేరుటౌన్



మండల కేంద్రంలో సోమవారం 6వ వార్డు వడ్డెర బస్తి కాలనీలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి వల్లపు ఉప్పలయ్య తండ్రి వల్లపు రాములు అనారోగ్యంతో మృతి చెందాడు. టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి, ఆలేరు నియోజకవర్గ ఇన్‌చార్జి బీర్ల ఐలయ్య కుటుంబ సభ్యులకు పరామర్శించాడు. మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు నీలం పద్మ వెంకటస్వామి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఏంఏ.ఎజాజ్, వెంకటేశ్వరరాజు, ఉట్కూరి సురేష్, వళ్లేపు రవి, కలకుంట్ల లోకేష్, సుంకరి విక్రమ్, జూకంటి సంపత్ , కార్యకర్తలు పాల్గొన్నారు.

జాతిపిత మహాత్మా గాంధీ వర్థంతి

నవతెలంగాణ- ఆలేరుటౌన్



మండల కేంద్రంలో సోమవారం జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతిని విగ్రహ వ్యవస్థాపక అధ్యక్షుడు చింతకింది రామానుజం ఆధ్వర్యంలో నటరాజ్ సైకిల్ స్టోర్ వద్ద పురపాలక సంఘం చైర్మన్ వస్పర్ శంకరయ్య పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ బేతి రాములు, కౌన్సిల్ సభ్యులు సీస రాజేష్, భేతి శ్రీనివాస్, గిరిరాజు వెంకటయ్య , మొర్తాల రమణారెడ్డి,పత్తి వెంకటేష్ గాంధీ అభిమానులు పాల్గొన్నారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ -వలిగొండరూరల్



ప్రభుత్వం చేపట్టిన రెండో విడత కంటి వెలుగును ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని వైస్ ఎంపీపీ బాతరాజు ఉమా బాలనరసింహ, సర్పంచ్ మీసాల శేఖర్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని వర్కట్ పల్లి ప్రాథమికోన్నంత పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా కంటిచూపు సమస్యలతో బాధపడుతున్న ప్రజలకు వైద్య సేవలు అందించాలని ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రావణ్,వార్డు సభ్యులు మీసాల నరేష్, కొప్పుల యాదిరెడ్డి,మీసాల అండాలు,లోతుమల్ల సుష్మిత,మీసాల ఆంజనేయులు,సుక్క సంధ్య,లోడ సుజాత,పంచాయతీ కార్యదర్శి కవిత,డాక్టర్ స్వామి,సత్యవతి, రాజేశ్వరి,మీనా తదితరులు పాల్గొన్నారు.

'రైతుల సంక్షేమాన్ని విస్మరించిన ప్రభుత్వాలు'

నవతెలంగాణ- ఆలేరురూరల్



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల సంక్షేమాన్ని విస్మరించాయని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి అన్నారు .సోమవారం మండలంలోని కొల్లూరు గ్రామంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడడానికి సీఎం కేసీఆర్ అనేక అబద్ధపు మాటలు చెప్పి అధికారంలోకి వచ్చాక రైతుల పట్ల వివక్ష చూపుతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు రైతులకు సబ్సిడీ పరికరాలు ఏకకాలంలో రైతులకు రుణమాఫీ చేసి రైతు కడుపునిండా తినే విధంగా చూసిందన్నారు. రైతులకు 24 గంటల కరెంటు ఇస్తున్నామని చెప్పినప్పటికీ కేవలం 9 గంటలు మాత్రమే ఇస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు జనగాం శ్రీ పాల్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు దీప ,మాజీ సర్పంచ్ శంకరయ్య ,మాజీ పాల సెంటర్ చైర్మెన్ గాజుల దశరథ ,నాయకులు గణేష్, రంగయ్య, బిక్షపతి, అంజయ్య పాల్గొన్నారు.

పంచాయతీరాజ్ చట్టాన్ని సవరణ చేయాలి

నవతెలంగాణ -ఆలేరుటౌన్

2018లో షరితులతో కూడిన పంచాయతీరాజ్ చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిందని, చట్టంలో మార్పులు తీసుకురావాలని ఆలేరు మాజీ శాసనసభ్యులు , యాదాద్రి భువనగిరి జిల్లా జడ్పి ఫ్లోర్ లీడర్ డాక్టర్ కే నగేష్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పంచాయతీ చట్టం మార్పు ద్వారా గ్రామాలలో అభివృద్ధి కుంటుపడిందని పేర్కొన్నారు. రాజ్యాంగ సవరణ ప్రకారం కలిగిన 29 హక్కులను అమలుపరచాలని పేర్కొన్నారు.

బియ్యం పంపిణీ

నవతెలంగాణ -ఆలేరురూరల్

మండలంలోని టంగుటూరు గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన భూపెల్లి ఆదాం కుటుంబ సభ్యులను గ్రామ ఎంపీటీసీ జూకంటి అనురాధ అనిల్ సోమవారం పరామర్శించి 50 కిలోల బియ్యం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ప్రేమ సాగర్ ,నాయకులు కేశవులు, రమేష్, యాదగిరి, సామీలు, చంద్రయ్య, శ్యామ్ ,నర్సింగారావు ,చంద్రయ్య ,సునీల్, ప్రసాదు, సంపత్, ఉప్పలయ్య, వెంకటేష్, అంజయ్య, శ్రావణ్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ జెండావిష్కరణ

నవతెలంగాణ -భువనగిరి



ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ గారు భారతదేశ ప్రజాసమస్యలపై చేపట్టిన భారత్ జోడో యాత్ర కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు పూర్తి అయిన సందర్భంగా సోమవారం జిల్లా కేంద్రంలో పీసీసీ సభ్యులు తంగళ్ళపల్లి రవికుమార్ ఆధ్వర్యంలో జాతీయ పతాక ఆవిష్కరణ చేశారు. అనంతరం పండ్లు పంపిణీ కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు కుక్కదూగ సోమయ్య, అనీసు రెహ్మాన్ చిస్తీ, టీపీసీసీ మైనార్టీ విభాగం ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ రఫీ దిన్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మనోజ్ యాదవ్, మున్సిపల్ కౌన్సిలర్లు పచ్చళ్ళ హేమలత జగన్మోహన్, నాజిమా సలావుద్దీన్, డీసీసీ ప్రధాన కార్యదర్శి నక్కల ఆది నారాయణ పాల్గొన్నారు.

అందరిది ఒకటే కుటుంబం...కాంగ్రెస్ కుటంబం

- టీపీసీసీ ప్రధానకార్యదర్శి చల్లమల్ల కృష్ణారెడ్డి

నవతెలంగాణ-చౌటుప్పల్



అందరిది ఒకటే కుటుంబం...కాంగ్రెస్ కుటుంబం... అందరిది ఒకటే జెండా...కాంగ్రెస్ జెండా అని టీపీసీసీ ప్రధానకార్యదర్శి చల్లమల్ల కృష్ణారెడ్డి అన్నారు. సోమవారం చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని రాజీవ్ స్మారక భవనంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలోని అసమానతలను తొలగించేందుకు కార్పొరేట్ వ్యవస్థను రూపుమాపేందుకు ప్రజలతో మమేకమై రాహుల్‌గాంధీ 135 రోజులుగా 4084 కిలోమీటర్లు ఎండా, వాన, ఎముకలు కొరికే చలిలో దిగ్విజయంగా ప్రజల ఆశీస్సులతో భారత్ జోడో యాత్ర పూర్తిచేశారన్నారు. జోడో యాత్ర సందేశాన్ని ప్రజలకు తెలిపేందుకు ఎఐసీసీ, టీపీసీసీ పిలుపుమేరకు మునుగోడు నియోజకవర్గంలోని చౌటుప్పల్ మండలంలో ఫిబ్రవరి 1 నుండి హాథ్ సే హాథ్ జోడో అభియాన్ యాత్ర దండుమల్కాపురం శ్రీ ఆందోల్ మైసమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు జరిపి బైక్‌ర్యాలీ నిర్వహించి, జైకేసారం గ్రామంలో యాత్ర ప్రారంభించబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి పార్టీ కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో డీసీసీ ప్రధానకార్యదర్శి ఆకుల ఇంద్రసేనారెడ్డి, కార్యదర్శి సుర్వి నర్సింహాగౌడ్, నాయకులు చిక్క నర్సింహా, జీంద్రు అంజిరెడ్డి, నల్ల నర్సింహా, బోయ దేవేందర్, బండారు ప్రభాకర్‌రెడ్డి, జెల్ల భావనారుషి, తగరం నాగరాజు, గుండు నర్సింహా, మహంకాళి మైసయ్య, లందగిరి భీమయ్య, బండమీది వెంకటేశ్, రాచకొండ భార్గవ్, ఊదరి శ్రీనివాస్, తీగుళ్ల చంద్రయ్య, బొడ్డు జంగయ్య, ఎర్ర విక్రమ్, ఊదరి శ్యామ్, దొనకొండ కృష్ణ పాల్గొన్నారు.

రైతులకు విరివిగా రుణాలు

- డీసీసీబీ చైర్మెన్ గొంగిడి

నవతెలంగాణ- యాదగిరిగుట్ట

సహకార సరస్ పరపతి సంఘాల ద్వారా రైతులకు విరివిగా రుణాలు అందజేస్తున్నట్లు ఉమ్మడి నల్లగొండ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ చైర్మెన్ గొంగిడి మహేందర్ రెడ్డి అన్నారు సోమవారం వంగపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరుపతి సంఘం ద్వారా మంజూరైన దీర్ఘకాలిక మరియు వ్యవసాయ రుణాలను లబ్దిదారులకు చెక్కులను అందజేశారు. లబ్దిదారులు చిన్న కందుకూరుకు చెందిన ఇంఢ్ల మల్లయ్య గొర్ల లోనూ రూ.750000 మోట కొండూరు మండల కేంద్రానికి చెందిన అనంతుల సిద్ధమ్మ డైరీ లోను రూ.500000 వర్తూరు గ్రామానికి చెందిన ఎంపాల సుధాకర్ రెడ్డి పౌల్ట్రీ 15 లక్షల 40వేలు, బాబు పేట గ్రామానికి చెందిన అంజాల మురళి గొర్లు పెంపకం 4 లక్షలు. మొత్తం నలుగురు లబ్దిదారులకు 31,90,000 చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతులు పిఎస్ఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ- భువనగిరి



భువనగిరి ఎమ్మెల్యేపైళ్ల శేఖర్ రెడ్డి సోమవారం పట్టణంలోని ప్రధాన రహదారికి ఇరువైపులా ఫుట్పాత్ పనులను పరిశీలించి తగు సూచనలు చేశారు. అనంతరం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో క్రీడా మైదానం పనులను పరిశీలించి తగు సూచనలు చేశారు. పనులను వేగవంతం చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ ఎనబోయిన ఆంజనేయులు, వైస్ చైర్మెన్ చింతల కిష్టయ్య, మార్కెట్ కమిటీ చైర్మెన్ ఎడ్ల రాజేందర్ రెడ్డి, కౌన్సిలర్ ఎవి. కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

నివాళులు అర్పించిన ఎమ్మెల్యే

భువనగిరి వైఎల్ఎన్ఎస్ బ్యాంకు మేనేజర్ నంగునూరి రమణ మృతి కి సంతాపంగా ఎ అర్ గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి పాల్గొని ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ ఎనబోయిన ఆంజనేయులు, వైస్ చైర్మెన్ చింతల కిష్టయ్య, వైఎల్ఎన్ఎస్ బ్యాంకు చైర్మన్ మందాడి వెంకటరెడ్డి, చవైస్ చైర్మన్ కొలుపుల వివేకానంద, డైరెక్టర్స్ మంచాల ప్రభాకర్, సోమరాజిరెడ్డి, నాయకులు ఇట్టబోయిన గోపాల్ పాల్గొన్నారు.

కొనసాగుతున్న మండల దీక్ష

నవతెలంగాణ - రాజాపేట

మండలంలోని రఘునాధపురం గ్రామాన్ని మండలం ఏర్పాటు చేయాలని, ప్రభుత్వం వెంటనే గెజిట్ విడుదల చేయాలని కోరుతూ చేస్తున్న రిలే నిరాహార దీక్ష సోమవారం174వ రోజుకు చేరుకుంది. ఈ దీక్షకి బైరా లక్ష్మినారాయణ, లెల్లపాటినర్సిరెడ్డి, అడెపుబాస్కర్ ,బొమ్మనరేశ్, ఎదునూరిప్రబాకర్ , కటకంనాగేష్, కటకంగణేశ్, ఆడెపుశ్రీశైలం మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచి గాడి పెల్లి శ్రవణ్ ఎంపీటీసీ బురియ రేణుక పెంటయ్య గౌడ్ ఉపసర్పంచి, పల్లె ప్రవీణ్, నరేందర్, సిద్ధిరాములు పాల్గొన్నారు.

జాతీయస్థాయి తైక్వాండో పోటీలకు చౌటుప్పల్ విద్యార్థులు

నవతెలంగాణ-చౌటుప్పల్



ఈ నెల 28,29 తేదీల్లో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో నిర్వహించిన రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీల్లో యాదాద్రి భువనగిరి జిల్లా నుండి 100 మంది విద్యార్థులు పాలొనగా. చౌటుప్పల్ పట్టణానికి చెందిన 35 మంది విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొని అందులో 25 మంది విద్యార్థులు జాతీయస్థాయి తైక్వాండో పోటీలకు అర్హత సాధించారు. సోమవారం ప్రతిభ కనబర్చిన విద్యార్థులను, కోచ్‌లను జిల్లా తైక్వాండో అసోసియేషన్ సెక్రటరీ గుర్రం కృష్ణ, ఆ సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కె.శ్రీహరి, ఎస్.శ్రీనివాస్ అభినందించారు. జాతీయస్థాయి పోటీల్లో మంచి ఫలితాలు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కోచ్‌లు కోట్ల సుధాకర్, తొర్పునూరి మల్లేశ్‌గౌడ్, కొండ సైదులుగౌడ్ పాల్గొన్నారు.



ప్రజాసమస్యలపై బలమైన ఉద్యమాలు నడపాలి

నవతెలంగాణ-మోతె

ఎడమ చంద్రారెడ్డి స్ఫూర్తితో ప్రజాసమస్యలపై బలమైన ఉద్యమాలు నడుపుతామని సీపీఐ(ఎం) కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లిసైదులు కోరారు.సోమవారం మండలకేంద్రంలో ఎడమ చంద్రారెడ్డి 33వ వర్ధంతిని పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు, వ్యవసాయకూలీలు, పేదలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం అనేక ఉద్యమాలు నడుపుతున్న చంద్రారెడ్డిని కాసాయి గూండాలు అతి దారుణంగా హత్య చేశారని విచార వ్యక్తం చేశారు.హత్యల ద్వారా ప్రజా ఉద్యమాలను అణచివేస్తామని అనుకోవడం తెలివి తక్కువతనమన్నారు.ఒక వీరుడు మరణిస్తే వేలాది వీరులు పుట్టుకొస్తారని చెప్పారు.బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత మతోన్మాద విధానాలకు పాల్పడుతూ మైనార్టీల దళితులపై దాడులకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు.దేశఐక్యతకు తీవ్ర నష్టం కలిగే విధంగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందని విమర్శించారు.అంతముందు చంద్రారెడ్డి స్థూపానికి పూలమాలలేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా పేదలకు బియ్యం, నగదు, విద్యార్థులకు నోటుబుక్స్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కాంపాటి శ్రీనివాస్, జి.ఏసు, కె.సత్యనారాయణ, చర్లపల్లి మల్లయ్య, బూడిదలింగయ్య, ఎడమపద్మ, జి.నాగయ్య, కిన్నెర పోతయ్య,వెలుగుమధు, దోసపాటి వెంకన్న, మేకల పుష్ప, కంపాటి జానయ్య, గురజాల నాగయ్య బుర్రాజు ఇండ్ల వెంకన్న దోసపాటి శీను పాల్గొన్నారు.



కల్యాణలక్ష్మీ చెక్కులు అందజేత

నవతెలంగాణ-గరిడేపల్లి

మండలపరిధిలోని తాళ్లమల్కాపురం గ్రామానికి చెందిన దాసరి సీత-గురుస్వామి, మచ్చ నాగలక్ష్మి-భుశయ్య వారి కుమార్తెలకు ఇటీవల వివాహం చెయ్యటంతో స్థానిక శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి సహకారంతో ప్రభుత్వం నుండి మంజరైన ఒక్కొక్కరికి రూ.10116 చెక్కులను తహసీల్దార్ కార్తీక్ సోమవారం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కుక్కడపు జ్యోతిగురువయ్య, జాన్ ఖాన్, కోట వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఆదివాసీ ఎస్టీ సెల్ వైస్‌చైర్మెన్‌గా నాగునాయక్

నవతెలంగాణ-మోతె

తెలంగాణ కాంగ్రెస్ రాష్ట్ర ఆదివాసి ఎస్టీ సెల్ వైస్ చైర్మన్‌గా మండలపరిధిలోని రాంపూర్ తండా సర్పంచ్ అంగోత్ నాగునాయక్ ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా ఆయన సోమవారం మాట్లాడుతూ రాష్ట్ర ట్రైబల్ జాతికి తన వంతు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు.కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున కార్గేకు, సోనియాగాంధీకి, రాహుల్‌గాంధీకి కృతజ్ఞతలు తెలిపారు.



మహాత్మాగాంధీ ఆశయ సాధనకు పాటుపడాలి

నవతెలంగాణ-తుంగతుర్తి

మహాత్మా గాంధీ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని ఆర్యవైశ్య జిల్లా రాజకీయ చైర్మెన్ తాటికొండ సీతయ్య, మండల అధ్యక్షులు ఓరుగంటి శ్రీనివాస్ అన్నారు.సోమవారం మండలకేంద్రంలోని గాంధీవర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలేసి నివాళులర్పించారు.
ఈ మేరకు వారు మాట్లాడుతూ గాంధీజీ దేశ స్వాతంత్రం కోసం అహర్నిశలు కృషి చేస్తూ సత్యాగ్రహం అహింసాపద్ధతుల్లో పోరాటం చేశారన్నారు.ఆయన పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకొని యువత ముందుకు సాగాలన్నారు. అనంతరం లెప్రసీ దినోత్సవ భాగంగా, డాక్టర్లు ఆరోగ్య సిబ్బంది ప్రజలు ప్రతిజ్ఞలో పాల్గొన్నారు. ప్రభుత్వదవాఖానలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు.కుష్టునివారణలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో వాసవి, వనిత క్లబ్ అధ్యక్షులు బండారు వినయ్ వీణ, మహిళా అధ్యక్షురాలు తల్లాడ సూర్య కళ, ఆర్యవైశ్య సంఘం మండల, ప్రధాన కార్యదర్శి ఈగ నాగన్న కోశాధికారి మాసెట్టి వెంకన్న, భవన నిర్మాణ కమిటీ అధ్యక్షులు పాలవరపు సంతోష్, గుమ్మడవెల్లి శ్రీనివాస్ ఆర్యవైశ్య సంఘం సీనియర్ నాయకులు ఓరుగంటి సత్యనారాయణ, బండారు దయాకర్, బండారు నాగన్న, గుమ్మడవెల్లి శ్రీనివాస్, వెంకటేశ్వర్లు ఓరుగంటి సుభాష్,తల్లాడశ్రీను, కేదారి బండారు నాగన్న, తల్లాడ పద్మసులోచన,సోమలక్ష్మీ, గ్రంథాలయ చైర్మెన్ గోపగాని రమేష్‌గౌడ్, ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ నాగునాయక్, సముద్రాల సూరి, యాదగిరి, భారతి, శైలజ పాల్గొన్నారు.



సూర్యాపేటలో...

తిరుమలగిరి: మున్సిపాలిటీ కార్యాలయంలో జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి మున్సిపల్ చైర్‌పర్సన్ పోతరాజు రజిని పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీలోని కస్తూర్బాగాంధీ పాఠశాలలో విద్యార్థినులచే ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ మల్లెల వందన, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ బిచ్చునాయక్, ప్రిన్సిపాల్ సుష్మిత, శ్రీలత, ఆశావర్కర్స్ పాల్గొన్నారు.

నేరేడుచర్ల :జాతపిత మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలను వాసవి మరియు వనితా క్లబ్ ల ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు.స్థానిక ప్రధాన కూడలి వద్ద ఏర్పాటుచేసిన చిత్రపటానికి వాసవి, వనితా క్లబ్ ల అధ్యక్షులు కొత్త లక్ష్మణ్ వీరవెల్లి శ్రీలత , ప్రధాన కార్యదర్శులు గజ్జల కోటేశ్వరరావు, పోలిశెట్టి సంధ్య, కోశాధికారి పోలిశెట్టిఅశోక్, ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షులు పాల్వాయి రమేష్, మహిళా విభాగం పట్టణ అధ్యక్షురాలు కందిబండ వాసంతి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం స్థానిక శ్రీ వాణి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో పాఠశాల డైరెక్టర్ కొణతం సీతారాంరెడ్డి నేతృత్వంలో విద్యార్థిని విద్యార్థులకు పరుగు పందెం ఏర్పాటు చేసి విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో వాసవి క్లబ్ మాజీ జోన్ చైర్మెన్లు కందిబండ శ్రీనివాసరావు, గెల్లి మహాలక్ష్మి , సభ్యులు మురారిశెట్టి రమేష్, పాల్వాయి గోపాలకృష్ణ, ఊటుకూరు నటరాజు, మాశెట్టి సైదయ్య, నీలా శ్రీనివాస్, వీరవల్లి కోటేశ్వరరావు, కందిబండ హరిప్రసాద్, అమరలింగం, రవి, శ్రీనివాస్, మధు, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ధూళిపాల ధనుంజయనాయుడు, గ్రంథాలయ మాజీ చైర్మెన్ కర్రి సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.


తిరుమలగిరిలో...

సూర్యాపేట: జాతిపిత మహాత్మా గాంధీ చూపిన శాంతి, అహింస, సత్యాగ్రహం మార్గంలో యువత పయనించాలని బీఆర్ఎస్ జిల్లా నాయకులు గండూరి కృపాకర్ అన్నారు.స్థానిక ఎంజీరోడ్డులోని గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్యసంఘం జిల్లా అధ్యక్షుడు మాశెట్టి అనంతరాములు, ప్రధాన కార్యదర్శి బండారు రాజా, వాసవి క్లబ్ జోనల్ చైర్మెన్ మీలా వాసుదేవ్, రీజినల్ చైర్మెన్లు కలకోటలక్ష్మయ్య, రాచకొండశ్రీనివాస్, ప్రెసిడెంట్ బెలిదె శ్రీనివాసులు, ట్రెజరర్ భువనగిరి కృష్ణ, వాసవి వనితా క్లబ్ సభ్యులు, ,ఆర్యవైశ్యసంఘం నాయకులు పాల్గొన్నారు.


తుంగతుర్తిలో...

మునగాల: మండలకేంద్రంలో సోమవారం వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ వర్ధంతి వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పలువురు ఆర్యవైశ్యులు పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం పెద్దలు నల్లపాటి శ్రీనివాస్, వాసవిక్లబ్ అధ్యక్ష కార్యదర్శులు కాపర్తి మణికంఠకుమార్, చక్కా కిశోర్, ఎల్‌వీ ప్రసాద్, సర్పంచ్ చింతకాయల ఉపేందర్, జిల్లా కోఆర్డినేటర్ పివిడి ప్రసాద్, జిల్లా జాయింట్ ట్రెజరర్ వాసా శ్రీని వాసరావు, కోశాధికారి అర్వపల్లి రామారావు, చిల్లంచర్ల శ్రీనివాసరావు, కందిబండ మంగేష్, బొగ్గారపు విజయ్, పా ల్గొన్నారు.



మునగాలలో...

ప్రజాసమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తా

- ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

నవతెలంగాణ-కోదాడరూరల్

ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామని ఎమ్మెల్యే బొల్లం మల్ల యాదవ్ అన్నారు. సోమవారం పురపాలక సంఘ పరిధిలోని లక్ష్మీపురం కాలనీ ఒకటి, రెండు వార్డుల్లో మున్సిపల్ నిధులతో నిర్మిస్తున్న సిసి రోడ్లు డ్రైన్ల పనులకు ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు. పట్టణంలోని 35 వార్డుల్లో మౌలిక సదుపాయాలు సిసి రోడ్లు డ్రైనేజీలు మంచినీటి సమస్య విద్యుత్తు, పారిశుద్ధ్యం తదితరు అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూస్తామన్నారు. దశలవారీగా అన్ని వార్డులకు అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తామన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉన్నామన్నారు. పనులు నాణ్యంగా చేయాలని గుత్తేదారులను సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ వెంపటి పద్మా మధుసూదన్, మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి, సామినేని రమేష్ ,కల్లూరు పద్మజ, మేదర లలిత, సామినేని ప్రమీల, శ్రీధర్ ,మున్సిపల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



గాంధీ వర్ధంతి

నవతెలంగాణ -భువనగిరిరూరల్

జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా భువనగిరి మండల ప్రజా పరిషత్ కార్యాలయ అవరణలో గాంధీ విగ్రహానికి సోమవారం ఎంపీపీ నరాల నిర్మల వెంకట స్వామి యాదవ్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు బొక్క కొండల్ రెడ్డి ,రాంపల్లీ కృష్ణ ,ఎంపిడిఓ నరేందర్ రెడ్డి , ఏపిఓ బాలస్వామి , ఉపాధిహామీ సిబ్బంది, టి ఎ లు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

క్రాంతి నగర్ యువజన కమిటీ కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ -ఆలేరుటౌన్

మండల కేంద్రంలో సోమవారం క్రాంతి నగర్ లో యువజన కమిటీ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షులు సుదగాని బాలరాజు,మెరుగు కృష్ణమూర్తి,సంగు భూపతి ,. అధ్యక్షునిగా కుందెన భానుచందు,ఉపాధ్యక్షులు చింతకింది రవికాంత్,అంబటి సతీష్,సుదగాని సాగర్,జిల్లా రమేష్,మామిడాల మహేష్,ప్రధాన కార్యదర్శులు,మెరుగు శ్రీధర్,పాశికంటి సంపతు,సహాయ కార్యదర్శులు చెన్న రాజేష, భీమగాని అరవింద్,కోశాధికారి,కౌతవరపు సాయికృష్ణ,కార్యవర్గ సభ్యులు బీరుకూరి ప్రదీపు, గోరంట్ల మహేష్,మెరుగు శ్రావణ, వల్లాల సాయికిరణ్, చింతకింది మహేష, రచ్చ సిద్ధులు,కడారి హరీష్,కటకమోజు విక్రమ్,సామల వినీత్ ,చింతకింది వినయ్ ,మెరుగు శ్రీను ,కొమ్ము శ్రావణ్ ఎన్నుకున్నారు.

శక్తి కేంద్ర ఇన్‌చార్జిల సమావేశం

నవతెలంగాణ- ఆలేరుటౌన్

మండల కేంద్రంలో సోమవారం వై.యస్.ఎన్ గార్డెన్ ఆవరణలో ఆలేరు నియోజకవర్గ స్థాయి శక్తి కేంద్ర ఇన్‌చార్జిలు, ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా బీజేపీరాష్ట్ర నాయకులు పడాల శ్రీనివాస్, సుదగాని హరిశంకర్ గౌడ్, హాజరై సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మొలగూరి బిక్షపతి, వాటిపల్లి శ్రీనివాస్ గౌడ్, రాఘవుల నరేందర్, ఏ.నరసింహారెడ్డి,కళ్లెం రవీందర్ రెడ్డి, చిరిగే శ్రీనివాస్, వట్టిపెల్లి శ్రీనివాస్ గౌడ్, బొట్టు అబ్బయ్య, ఉట్కూరి అశోక్ గౌడ్, మాదిరెడ్డి సుభాష్ రెడ్డ, పక్కీరు రాజేందర్ రెడ్డి ,తదితరులు పాల్గొన్నారు.

రేషన్ డీలర్ల సమస్యలను పరిష్కరించాలి

నవతెలంగాణ- బొమ్మలరామరం

రేషన్ డీలర్ల సమస్యలను పరిష్కరించాలని రేషన్ డీలర్ల సంఘం రాష్ట ప్రధాన కార్యదర్శి కందుల శంకర్,జిల్లా అధ్యక్షులు రాజయ్య అన్నారు. మండల కేంద్రంలోని సోమవారం సమావేశం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ..రేషన్ డీలర్లను ప్రభుత్వం ఉద్యోగాలుగా గుర్తించాలన్నారు. ఈ కార్యకమంలో జిల్లా ఉపాధ్యక్షులు సుర్వి వెంకటేష్ గౌడ్ ,మండల అధ్యక్షులు దశరథ నాయక్, ఉపాధ్యక్షులు శివకుమార్, ప్రధాన కార్యదర్శి మంగా ప్రకాష్, సలహాదారులు టి అరుణ ఆంజనేయులు, సహాయ కార్యదర్శి పద్మ జంగయ్య,బాలరాజు, యాదగిరి, రేషన్ డీలర్లు తదితరులు పాల్గొన్నారు.



భువనగిరిలో బస్సులో ఆపాలని వినతి

నవ తెలంగాణ -భువనగిరి రూరల్

వరంగల్ వెళ్లే బస్సులను భువనగిరిలో ఆపాలని కోరుతూ బీఆర్ఎస్ జిల్లా నాయకులు నక్కల చిరంజీవి యాదవ్ సోమవారం టీఎస్ఆర్టీసీ ఎండి సజ్జనార్‌కు వినతిపత్రం అందజేశారు. సజ్జనార్ వెంటనే స్పందించి తప్పనిసరిగా భువనగిరిలో ఆపేలా చూస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు లక్ష్మీనారాయణ యాదవ్, కుమార్ యాదవ్ లు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ- రామన్నపేట

మండలంలోని ఇంద్రపాలనగరం గ్రామానికి చెందిన నీరుడు లింగస్వామి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా సోమవారం ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ సభ్యులు లింగస్వామి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు రూ.30 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గర్దాస్ విక్రమ్, నీరుడు శ్రీరాములు, నరేందర్, సంతోష్, సతీష్, సాయి, శ్రీకాంత్, మధు, వెంకటేశం, తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ తీరుపై ఎంపీపీ ఆగ్రహం

- రోడ్డుపై బైటాయింపు రాస్తారోకో

నవతెలంగాణ -బొమ్మలరామరం

మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ ముందు సోమవారం ఆధ్వర్యంలో ఎంపీపీ చిమ్ముల సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు, గద్దరాళ్ల తండకు చెందిన అమాయకులైన గిరిజనులను పోలీసులు అక్రమంగా అరెస్టు చేశారన ఎంపీపీ విమర్శించారు. ఘటనపై విచారణ కోసం పిలిచి, ఎలాంటి సమాచారం ఇవ్వకుండా 14 మంది గిరిజనులను అరెస్టు చేయడం సరైన పద్ధతి కాదని ఎంపీపీ మండిపడ్డారు. బొమ్మలరామారం టు హైదరాబాద్ మెయిన్ రోడ్డు పై ధర్నా నిర్వహించడంతో, సుమారు నాలుగు గంటలసేపు ధర్నా కార్యక్రమం నిర్వహించారు.సీఐ వెంకయ్య హామీ ఇవ్వడంతో ధర్నా విరమించాడు.

సీఐ వివరణ..

ఎక్కడైనా అక్రమాలకు పాల్పడితే అరెస్టు చేయడం మా బాధ్యతని, చట్టాలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని,పోలీసులపై దాడి చేసిన వ్యక్తులను



గుర్తించామని, ఐడి కార్డులతో సహా పోలీసులను చెప్పాక కూడా అవగాహన లేకుండా పోలీసులపై దాడి చేసి గాయపరిచిన వ్యక్తులను గుర్తించామని,పై అధికారుల ఆదేశాల మేరకు కేసులు నమోదు చేసి రిమాండ్ పంపించామని తెలిపారు.

గ్రామాలభివృద్ధే లక్ష్యం

- ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి

నవతెలంగాణ- భువనగిరిరూరల్

గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నామని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. మండలంలోని బండ సోమవారం గ్రామంలో సోమవారం జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం గ్రామంలో పర్యటిస్తూ ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈజీఎస్ నిధులు 20 లక్షల తో గ్రామపంచాయతీ నూతన భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం అనాజిపురం, తాజ్‌పూర్‌లో రూ.30 లక్షలతో సీసీ రోడ్డు పనులకు, ఎస్‌డిఎఫ్ నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాతనే గ్రామాలలో మౌలిక వసతులు మెరుగుపడ్డాయని, గ్రామాలలో నూతన గ్రామ పంచాయతీ భవనాలు నిర్మిస్తున్నట్టు తెలిపారు. రాష్ట్రంలో అమలు పరుస్తున్న పథకాలు దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. ఈ



కార్యక్రమంలో ఎంపీపీ నారాల నిర్మల వెంకటస్వామి యాదవ్, జెడ్పిటిసి సుబ్బూరు బీరు మల్లయ్య, సర్పంచ్ నానం పద్మకృష్ణ గౌడ్, ఎంపీటీసీ కొండల్ రెడ్డి, మాజీ సర్పంచ్ కాటికి జంగయ్య యాదవ్, నాయకులు లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ -ఆలేరురూరల్

ఆలేరు మండలంలోని అన్ని గ్రామ శాఖ అధ్యక్షుల విభాగం క్యాలెండర్‌ను డీసీసీబీ చైర్మెన్ గొంగిడి మహేందర్ రెడ్డి వారి నివాసంలో సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ఆలేరు మండల ప్రజలు టీఆర్ఎస్ నాయకులు గ్రామ శాఖ అధ్యక్షులు రెండు పర్యాయాలుగా ఎమ్మెల్యే సునీత మహేందర్ రెడ్డిని గెలుపునకు కృషి



చేసినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం గ్రామ శాఖల ఆధ్వర్యంలో వారిని శాలువతో ఘనంగా సన్మానించారు .ఈ కార్యకమంలో బీఆర్ఎస్ యువజన విభాగ ప్రధాన కార్యదర్శి సిరబోయిన వెంకటేష్ ,మండల పార్టీ అధ్యక్షుడు గంగుల శ్రీనివాస్, వైస్ ఎంపీపీ గాజుల లావణ్య వెంకటేష్, మండల సెక్రెటరీ జనరల్ రచ్చ రామ నరసయ్య ,యువజన ,విద్యార్థి విభాగం అధ్యక్షులు కృష్ణ ,భాను ,సారాజిపేట ఉపసర్పంచ్ కంతి మహేందర్ ,పలు గ్రామ శాఖ అధ్యక్షులు వెంకట పాపిరెడ్డి ,మహేందర్ ,పరశురాం, మహేందర్ ,స్వామి ,మల్లేష్, శ్రీనివాస్ ,బిఆర్ఎస్ నాయకులు దూసరి గణేష్ ,మురిగాడి అశోక్, సొంటెం ప్రవీణ్ ,పసుపుల సురేష్ ,కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

వరి సాగుపై శిక్షణా కార్యక్రమం

నవతెలంగాణ- భువనగిరిరూరల్

మండలం బోలేపల్లి గ్రామ రైతు వేదికలో సోమవారం వ్యవసాయ శాఖ , స్వామి వివేకానంద గ్రామీణ అభివృద్ధి సంస్థ నల్లగొండ ఆధ్వర్యంలో రైతులకు వరి పంటలో తడి, పొడి పద్ధతిలో వరి సాగు చేసే విధానంపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వివేకానంద గ్రామీణ అభివృద్ధి సంస్థ సీఈఓ గౌస్ మాట్లాడుతూ వరి పంటలు ఒక ప్లాస్టిక్ పైపు ద్వారా తడి , పొడి పద్ధతిలో అనగా కొద్ది రోజులు నీరు పెట్టి దాన్ని మరలా కొద్ది రోజులు నీరు ఆపివేసి వరి సాగు చేసే విధానాన్ని తడి పొడి పద్ధతి అని వివరించారు. ఈ పద్ధతి పాటించడం వలన వరిలో ఉత్పత్తి అయ్యే మీథేన్ వాయువుని తగ్గించి పర్యావరణ పరిరక్షణ చేయాలని సూచించారు. క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి జి సతీష్ కుమార్ మాట్లాడుతూ తడి పొడి పద్ధతి వల్ల కలిగే ఉపయోగాలు, మీథేన్ వాయు వల్ల కలిగే నష్టాలు వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మద్ది బుచ్చి రెడ్డి , గ్రామ ఎంపీటీసీ గడ్డమీది



చంద్రకళ వీరస్వామి గౌడ్, రైతుబంధు సమితి కోఆర్డినేటర్ ఏనుగు వెంకట్ రెడ్డి, ఆకు తోట బాయి తండ సర్పంచ్ కేతవత్ సక్రి, గ్రామ రైతులు, సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

బీర్ల ఐలయ్య ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-తుర్కపల్లి



మండలంలోని రుస్తాపూర్ గ్రామంలో నిర్వహిస్తున్న శ్రీ భ్రమరంభ మల్లికార్జున స్వామి,రేణుక ఎల్లమ్మ తల్లి వారి బ్రహ్మోత్సవాలలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య రుస్తాపూర్ చౌరస్తా నుండి ర్యాలీతో వెళ్లి స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఐలయ్యకు స్వాగతం పలికి సన్మానించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలి



నవ తెలంగాణ -భువనగిరి రూరల్

ప్రజావాణి దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలని జిల్లా కలెక్టరు పమేలా సత్పతి జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేటు సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆమె ప్రజల నుండి 25 ఫిర్యాదులను స్వీకరించారు. రెవిన్యూ శాఖ 20, ఎస్.సి. సంక్షేమ శాఖ 3, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ 2 ఉన్నాయి.ప్రజావాణి ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దీపక్ తివారీ, జిల్లా రెవెన్యూ అడిషనల్ కలెక్టరు డి శ్రీనివాసరెడ్డి, కలెక్టరేట్ పరిపాలన అధికారి ఎం నాగేశ్వర చారి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

రామన్నపేట:తెలంగాణ బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ (సిఐటియు అనుబందం) డైరీ, క్యాలెండర్ ను సోమవారం మండల కేంద్రంలోని సహాయ కార్మిక అధికారి (ఎ.ఎల్.ఓ) శేషారత్నం భవన నిర్మాణ సంఘం కార్మికులతో కలసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎఎల్ఓ శేషారత్నం మాట్లాడుతూ కార్మిక సంఘాల పోరాట ఫలితంగా ప్రభుత్వం అందించే కార్మిక సంక్షేమ పథకాలను కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కింది స్థాయి కార్మికులకు పథకాలపై అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అధ్యక్షులు యాదయ్య, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు గొరిగె సోములు, సీఐటీయూ జిల్లా కమిటి సభ్యుడు బొడ్డుపల్లి వెంకటేశం, మండల అధ్యక్ష,కార్యదర్శులు వంగాల మారయ్య, జంపాల రమేష్, నూనె అంజయ్య, దేశపాక సైదులు, గొరిగె ఆదిమల్లయ్య, గాదె నర్సింహ్మా, కంకల నర్సింహ్మా తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ పాలనలో ప్రగతి బాటలో పల్లెలు

- దేశాన్ని పాలించే సత్తా ఉన్న నాయకుడు కేసీఆర్
- ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నవతెలంగాణ- రామన్నపేట

మంచి పాలన దక్షిత ఉన్న నాయకుడు కేసీఆర్ పాలనలో రాష్ట్రంలోని పల్లెలన్నీ ప్రగతి బాటలో పయనిస్తున్నాయని స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. సోమవారం మండలంలోని నీర్నేముల గ్రామంలో రూ.40 లక్షల వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు, నిధాన్ పల్లి గ్రామంలో రూ. 20 లక్షల రూపాయల నిధులతో నిర్మించనున్న పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య శంకుస్థాపన చేశారు. మండల కేంద్రంలో మాత్మ గాంధీ వర్ధంతి సందర్భంగా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని అన్ని పల్లెల్లో కోట్లాది రూపాయల నిధులతో అభివృద్ధి పనులు శరవేగంగా సాగుతున్నాయి అన్నారు. ప్రజలందరూ కేసీఆర్ కు అండగా నిలవాలని ఆయన కోరారు. దేశ ప్రజలంతా కేసీఅర్ పాలనను కొనియాడుతున్నారు. దేశాన్ని పాలించే సత్తా ఉన్న నాయకుడు కేసీఆర్ అని ఆయన అన్నారు. రామన్నపేట - లక్ష్మాపురం వయా నీర్నేముల బిటి రోడ్డు మరమత్తులకు 1 కోటి 30 లక్షలు నిధులు మంజూరు అయ్యాయన్నారు. ఇప్పటికే 60 లక్షలతో పలు అభివృద్ధి పనులను పూర్తి చేశామన్నారు. నీర్నేముల - కొత్తగూడెం రోడ్డు మరమ్మతులకు 20 లక్షలు, నిధాన్ పల్లి - బోగారం రోడ్డు మరమ్మతులకు 23 లక్షలు మంజూరు చేశామన్నారు. యాదవ, గౌడ సంఘాల కమ్యూనిటీ హాళ్ల నిర్మాణానికీ కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో



స్థానిక తహసిల్దార్ వలిగొండ ఆంజనేయులు, ఆయా గ్రామాల సర్పంచులు గుత్త నరసింహారెడ్డి, ముత్యాల సుజాత, ఎంపీపీ కే జ్యోతి, జెడ్పిటిసి పున్న లక్ష్మీ, వైస్ ఎంపీపీ నాగటి ఉపేందర్, పిఏసిఎస్ చైర్మన్ నంద్యాల బిక్షం రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంభంపాటి శ్రీనివాస్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మందడి ఉదయ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పోచబోయిన మల్లేశం, వివిధ గ్రామాల సర్పంచులు లక్ష్మీనర్సు, రేఖ యాదయ్య, ఎంపీటీసీ గోగుపద్మ నాయకులు మందడి రవీందర్ రెడ్డి, పున్న జగన్మోహన్, కడారి స్వామి యాదవ్, అంతటి రమేష్, బద్దుల రమేష్, పోతరాజు సాయికుమార్, జాడ సంతోష్, తదితరులు ఉన్నారు

కొత్తగా సదరం సర్టిఫికేట్ కావాలనుకునే వారు మీ సేవలో దరఖాస్తు చేసుకోవాలి

నవ తెలంగాణ -భువనగిరి రూరల్

ఫిబ్రవరి నెలలో జరిగే సదరన్ క్యాంపు రెన్యువల్ దరఖాస్తులు, నూతనంగా సదరి సర్టిఫికెట్ కావాలనుకునే వారు సంబంధిత మండలంలో మీ సేవ కేంద్రంలో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఉపేందర్ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో కోరారు. ఆర్థోపెడిక్ శారీరక లోపం కలవారు ఫిబ్రవరి 4వ , 9వ , 25వ తేదీన 120 కొత్త స్టాల్స్, 40 తాత్కాలిక సర్టిఫికెట్ స్టాల్స్ ,కంటి లోపం కలవారికి ఫిబ్రవరి 7వ , 14వ, 21వ తేదీన 60 కొత్త స్లాట్స్, 30 తాత్కాలిక సర్టిఫికెట్ స్లాట్స్ దరఖాస్తు చేసుకోవచ్చని, మానసిక రుగ్మత కలవారు ఫిబ్రవరి 6వ , 15వ , 22వ తేదీ 28వ తేదీలలో 120 కొత్త స్లాట్స్, 40 తాత్కాలిక సర్టిఫికెట్ స్లాట్స్ దరఖాస్తు చేసుకోవచ్చని, వినికిడి లోపం కలవారు ఫిబ్రవరి 7వ తేదీన 30 కొత్త స్లాట్, 10 తాత్కాలిక సబ్టిట్యూట్ స్లాట్స్ దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. మోకాళ్ళ నొప్పులు వంటి నొప్పులు ముసలితనముతో బాధపడుతున్న వారు, గుండె కిడ్నీ లివర్ క్యాన్సర్ రొమ్ము క్యాన్సర్ బ్లడ్ క్యాన్సర్ ఇతర దీర్ఘకాలిక రోగాలు ఉన్నవాళ్లు సదరు క్యాంపుకు దరఖాస్తు చేసుకోవద్దన్నారు. అర్హత ఉన్న వాళ్ళు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని, డాక్టర్ల బృందం పరీక్ష నిర్వహించి వికలత్వ శాతం నిర్ధారించిన తర్వాతనే సదరి సర్టిఫికెట్ ఇవ్వబడుతుందని తెలిపారు. పైన తెలిపిన తేదీలలో ఒకవేళ డాక్టర్ అత్యవసర పరిస్థితిలో అందుబాటులో లేనియెడల ఆ రోజు జరిగే సదరన్ క్యాంపు రద్దు చేయబడుతుందని, మీసేవ కేంద్రంలో బుక్కు చేసుకున్న తేదీ నాడు మాత్రమే సంబంధించిన దివ్యాంగులు ఏరియాస్ పత్రి భువనగిరిలో తగిన ధ్రువపత్రాలు అనగా ఆధార్ కార్డు ఫోటో రేషన్ కార్డు ఓటర్ కార్డు రిపోర్టులు సదరన్ క్యాంపుకు తీసుకొని హాజరుకావాలని కోరారు.

అదనంగా మరో సంఘ బంధాన్ని ఏర్పాటు చేయాలని వినతి

నవతెలంగాణ -రామన్నపేట

మండలంలోని కక్కిరేణి గ్రామంలో 50 స్వయం సహాయక సంఘాలు ఉన్నాయని వాటినీ ఆర్థిక, మహిళ సాధికారత దిశలో వారి



అభివృద్ధి కోసం అదనంగా మరో సంఘ బంధం 2 ను ఏర్పాటు చేసి, వి బీ ే క న ం నియంవించాలని కోరుతూ సోమవారం స్థానిక ఏపీఎం (వె ల ం గ ్ ం) రాంప్రసాద్‌కు సీపీఐ (ఎం) గ్రామ శాఖ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎం) పార్టీ మండల కార్యదర్శి బోడ్డుపల్లి వెంకటేశం, మండల నాయకులు వేముల సైదులు, శాఖ కార్యదర్శి కన్నెబోయిన యాదయ్య, బూడిద సంజీవ తదితరులు పాల్గొన్నారు.

ఇన్‌చార్జి ఎంపీడీవో జ్ఞాన ప్రకాష్ రావు

నవ తెలంగాణ - రాజాపేట

రాజపేట ఇన్‌చార్జి మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా ఆలేరు మండల ఎంపీడీవో పనిచేస్తున్న జ్ఞాన ప్రకాష్ రావు సోమవారం రాజాపేట ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించారు. ముఖ్య కార్యనిర్వహణ అధికారి జిల్లా ప్రజా పరిషత్ యాదాద్రి భువనగిరి ఉత్తర్వుల మేరకుఇంచార్జ్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి రాజపేట గా బాధ్యతలు స్వీకరించిన పి జ్ఞాన ప్రకాష్ రావు మాట్లాడుతూ మండల అభివృద్ధికి , రాజకీయాలకు అతీతంగా పని చేస్తానని తెలియజేశారు. మండల సర్వతో ముఖాభివృద్ధికి కృషి చేస్తానని తెలియజేశారు .



మహాత్మాగాంధీ వర్ధంతి

నవతెలంగాణ - భువనగిరి

స్థానిక గాంధీ పార్కు యందు మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా సోమవారం మున్సిపల్ చైర్మెన్ఎన్నబోయిన అంజనేయులు గాంధీకాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ చింతల కిష్టయ్య, వార్డు సభ్యులు డి భగత్, కోళ్ల దుర్గాభవాని, కోఆప్షన్ సభ్యులు రాచమల్ల రమేష్, నాయకులు ఇక్బాల్ చౌదరి, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



ఫిబ్రవరి నెలలో పోడు భూముల పట్టాలు పంపిణీ

నవతెలంగాణ- భువనగిరిరూరల్


ఫిబ్రవరి నెలలో పోడు భూముల పట్టాలను అర్హులకు పంపిణీ చేయడం జరుగుతుందని రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమం, గిరిజన అభివృద్ధి శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ తెలిపారు. సోమవారం నాడు హైదరాబాద్ నుండి రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమం, గిరిజన అభివృద్ధి శాఖ మంత్రి సత్యవతి రాథోడ్, రాష్ట్ర అటవీ శాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, రాష్ట్ర స్థాయి ఉన్నత అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్లతో కంటి వెలుగు, మన ఊరు మన బడి, పోడు భూములు, టీచర్ల బదిలీలు, ఆయిల్ పామ్ సాగుపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.

జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి వివరిస్తూ... జిల్లాలో ఈరోజు వరకు 28,155 మందికి కంటి పరీక్షలు నిర్వహించడం జరిగిందని 7,463 రీడింగ్ కళ్లద్దాలు అందించడం జరిగిందని, 5006 ప్రిస్క్రిప్షన్ కళ్ళద్దాల కోసం ఆర్డర్ పెట్టడం జరిగిందనీ తెలిపారు. 34 టీముల ద్వారా ఇప్పటివరకు 30 గ్రామ పంచాయతీలు, 07 మున్సిపల్ వార్డులను పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. ఉపాధ్యాయుల బదిలీలు సంబంధించి 1657 ఆన్ లైన్ దరఖాస్తులు వచ్చాయని, సీనియారిటీ లిస్టు సంబంధించి అభ్యంతరాలను పరిశీలించి ఆన్ లైన్ చేయడం జరుగుతుందని తెలిపారు. మన ఊరు మన బడి కార్యక్రమం కింద జిల్లాలోని 17 మండలాలలో ఎంపికైన 34 మోడల్ స్కూళ్ళకు గాను 24 స్కూళ్ళు ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయని, మిగతా పాఠశాలల పనులను కూడా వేగంగా పూర్తి చేస్తామని, పూర్తయిన పాఠశాలలను ప్రజాప్రతినిధుల సహకారంతో, తల్లిదండ్రులు విద్యార్థుల భాగస్వామ్యంతో ప్రారంభించుకుంటామని తెలిపారు. ఆయిల్ పామ్ సాగు గురించి వివరిస్తూ వచ్చే మార్చి చివరి వరకు 4800 ఎకరాలలో సాగుకు గాను ప్రస్తుత జనవరిలో 147 మంది రైతులకు సంబంధించిన 756 ఎకరాలలో ఆయిల్ పామ్ మొక్కలను నాటడం జరిగిందని, మార్చి చివరి లోగా లక్ష్యాన్ని పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ దీపక్ తివారి, జిల్లా రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ డి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మందడి ఉపేందర్ రెడ్డి, జిల్లా అటవీ అధికారి పద్మజా రాణి, జిల్లా వైద్యాధికారి డాక్టర్ మల్లికార్జునరావు, జిల్లా ఉద్యానవన అధికారి అన్నపూర్ణ, జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, జిల్లా పంచాయతీ అధికారి సునంద, జిల్లా విద్యా శాఖ అధికారి నారాయణ రెడ్డి, కలెక్టరేట్ పరిపాలన అధికారి నాగేశ్వర చారి, అధికారులు పాల్గొన్నారు.

అనాజిపురంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

నవతెలంగాణ -భువనగిరి రూరల్

భువనగిరి మండలంలోని అనాజిపురం గ్రామంలో 35 లక్షలతో సీసీ రోడ్ పనులను, హెల్త్ సబ్ సెంటర్ 20 లక్షలు, ఎస్‌డిఎఫ్ 25 లక్షల నిధులతో పలు అభివృద్ధి పనులను భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి సోమవారం ఎంపీపీ నరాల నిర్మల వెంకటస్వామి యాదవ్, జెడ్పీటీసీ సుబ్బూరు బీరు మల్లయ్య తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామంలో సిసి రోడ్లు పూర్తి చేస్తానని, మూడు కమ్యూనిటీ వాళ్లను త్వరలోనే మంజూరు చేసి, శంకుస్థాపన చేస్తానని హామీ ఇచ్చినట్లు సర్పంచ్ ఎదునూరి ప్రేమలత మల్లేశం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరమ్ జిల్లా అధ్యక్షురాలు (సిపిఎం నాయకురాలు)



గునుగుంట్ల కల్పనా శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడ్ల రాజేందర్ రెడ్డి, భువనగిరి సింగిల్ విండో చైర్మన్ నోముల పరమేశ్వర్ రెడ్డి, మండల అధ్యక్షుడు జనగాం పాండు, ఓం ప్రకాష్ గౌడ్, పాల సంఘం చైర్మన్ నాగుల పా%శీ%డు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.



ఘనంగా శతఘటాభిషేకం

నవతెలంగాణ- భూదాన్ పోచంపల్లి

శ్రీ మార్కండేశ్వర స్వామి 46 వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు భాగంగా సోమవారంశివ పంచాంగ పూర్ణవతి మహిళలు దేవస్థానం కమిటీ వారు.టూరిజం పార్కు వద్ద ఐదు నదులజలాల నీరును ఏర్పాటు చేసి వందలాది మంది మహిళలతో శత ఘటాభిషేకం ఘనంగా నిర్వహించారు కాంగ్రెస్ పార్టీ డిసిసి జిల్లా అధ్యక్షులుకుంభం అనిల్ కుమార్ రెడ్డి కుటుంబ సమేతంగా శ్రీ మార్కండేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు సంస్కృత కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో మార్కండేశ్వర స్వామి దేవాలయం అధ్యక్షులు బడుగు చండీకేశ్వర్ ఉపాధ్యక్షులు భోగ చంద్రశేఖర్ కార్యదర్శి రుద్ర బాలరాజు కోశాధికారి మంగళపల్లి రాజా రమేష్ ధర్మకర్తల భారత బాలరత్నం మంగళపల్లి రమేష్ పాలాది యాదగిరి సీత కృష్ణ భువనగిరి యాదగిరి భోగ సిద్ధిరాములు గోలి యాదగిరి గుండు బాల నరసింహ సీత వరమ్మ పట్నం పారిజాత దేవాలయ ప్రధాన అర్చకులు దోర్నాల కృష్ణా పంతులు అర్చక సలహాదారులు అధ్యక్షులు తెలంగాణ పద్మ బ్రాహ్మణ పురోహిత సంఘంరుద్ర పాండురంగ దేవాలయ అర్చకులు ప్రసాదు పాండు నరేందర్ పాల్గొన్నారు.



వడపర్తిలో జాతీయ కుష్ఠు నివారణా దినోత్సవం

నవతెలంగాణ -భువనగిరిరూరల్

మండలంలోని వడపర్తి గ్రామంలో సోమవారం జాతీయ కుష్టు నివారణా దినోత్సవం సందర్భంగా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో స్పర్శ అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. మొదట జాతిపితకు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మల్లికార్జునరావు, జిల్లాలు అధికారి డాక్టర్ పాపారావు, గ్రామ సర్పంచ్ ఎలిమినేటి కృష్ణారెడ్డి, వైద్యాధికారి డాక్టర్ యామిని కాంచన ,సూపర్వైజర్లు ప్రఫుల్ల నవీన్ కుమార్ హెల్త్ అసిస్టెంట్ కిరణ్ , సురేష్ కుమార్ , సునంద, సాయి, ప్రసన్న, సుగుణ, ఆశా కార్యకర్తలు సంతోష ,లలిత ఐలమ్మ పాల్గొన్నారు.

అంబభవాని లిఫ్టుతో నేరేడుగొమ్ము సస్యశ్యామలం

• ఎమ్మెల్యే రవీంద్రకుమార్

నవతెలంగాణ-చందంపేట

అంబ భవాని లిఫ్టుతో నేరడుగొమ్ము మండలం సస్యశ్యామలం అవుతుందని దేవరకొండ శాసన సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. సోమవారం ఊరు మన ప్రభుత్వం-మన పథకాలు" కార్యక్రమంలో భాగంగా నేరడుగొమ్ము మండలం మొసనగడ్డ తండాలో రూ.25లక్షల, కొత్తపల్లి గ్రామంలో రూ.25లక్షల అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రూ.184.56కోట్లతో అంబ భవాని లిఫ్టు పనులు జరుగుతున్నాయి తెలిపారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బాణావత్ పద్మహన్మనాయక్, సర్పంచుల ఫోరం అధ్యక్షులు లోకసాని తిరపతయ్య, పీఏసీఎస్ చైర్మెన్ ముక్కమల్ల బాలయ్య, సర్పంచులు బాణావత్ హంస, మండల ప్రధాన కార్యదర్శి కేతవత్ రవీందర్, బైరెడ్డి కొండల్ రెడ్డి, పాషా,మాజీ మార్కెట్ డైరెక్టర్ వాడిత్య బాలు,పల్స వెంకటయ్య,బోడ్డుపల్లి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



సంపూర్ణ అంధత్వ నిర్మూళన ప్రభుత్వం లక్ష్యం

నవతెలంగాణ-చందంపేట

సంపూర్ణ అంధత్వ నిర్ములన ప్రభుత్వం లక్ష్యమని ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. సోమవారం నేరడుగొమ్ము మండలం కొత్తపల్లి గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. భౌతికంగా చూపు కోల్పోయిన వారికి తిరిగి చూపు ప్రసాదించడానికి చేపట్టిన కార్యక్రమమే కంటి వెలుగు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బాణావత్ పద్మహన్మనాయక్, సర్పంచుల ఫోరం అధ్యక్షులు లోకసాని తిరపతయ్య, పీఏసీఎస్ చైర్మెన్ ముక్కమల్ల బాలయ్య, ఎంపీడీఓ ఝాన్సీలక్ష్మీ, మండల ప్రధాన కార్యదర్శి కేతవత్ రవీందర్, బైరెడ్డి కొండల్‌రెడ్డి, పాషా, వాడిత్య బాలు, పల్స వెంకటయ్య, బోడ్డుపల్లి కృష్ణ, బాణావత్ భారత్ కుమార్, కుంభం నరేష్ గౌడ్, బషీర్,దూడ బావోజీ, కేతవత్ ఫుల్ సింగ్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

గాంధీజీ మార్గం యువతకు ఆదర్శం

• ఎంజీయూ వీసీ ఆచార్య గోపాల్‌రెడ్డి

నవతెలంగాణ-నల్లగొండడెస్క్

మహాత్మా గాంధీ మార్గం యువతకు ఆదర్శమని మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య గోపాల్‌రెడ్డి అన్నారు. గాంధీ వర్ధంతి సందర్భంగా సోమవారం ఎంజియూలో గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య తుమ్మ కృష్ణారావు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కార్యకర్తలే పార్టీకి నిజమైన బలం

ఎమ్మెల్యే రవీంద్రకుమార్

నవతెలంగాణ-చందంపేట

కార్యకర్తలే పార్టీకి నిజమైన బలమని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. సోమవారం నేరడుగొమ్ము మండలం మొసనగడ్డ తండాలో బీఆర్ఎస్ పార్టీ జెండాను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....గడపగడపకు ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాల ఫలాలు అందుతున్నాయన్నారు. కార్యకర్తలకు ఏ ఆపద వచ్చినా అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బాణావత్ పద్మహన్మ నాయక్, సర్పంచుల ఫోరం అధ్యక్షులు లోకసాని తిరపతయ్య, పీఏసీఎస్ చైర్మెన్ ముక్కమల్ల బాలయ్య, సర్పంచు బాణావత్ హంస, మండల ప్రధాన కార్యదర్శి కేతవత్ రవీందర్, మాజీ పీఏసీఎస్ చైర్మన్ బైరెడ్డి కొండల్ రెడ్డి, పాషా, మాజీ మార్కెట్ డైరెక్టర్ వాడిత్య బాలు, పల్స వెంకటయ్య, బోడ్డుపల్లి కృష్ణ, బాణావత్ భారత్ కుమార్,కుంభం నరేష్ గౌడ్, బషీర్, తదితరులు పాల్గొన్నారు.

బీఎస్పీ మండల ఉపాధ్యక్షునిగా జిల్లగోని మహేందర్

నవతెలంగాణ-నాంపల్లి

నాంపల్లి మండల బీఎస్పీ ఉపాధ్యక్షుడిగా నేరళ్లపల్లి గ్రామానికి చెందిన జిల్లగోని మహేందర్ ముదిరాజ్‌ని నియమించారు. సోమవారం నాంపల్లి మండల బీఎస్పీ అధ్యక్షుడు పల్లేటి వినోద్‌కుమార్ నియామక పత్రాన్ని అందజేశారు.

ఫిబ్రవరి 22 లోగా ఓపెన్ టెన్త్, ఇంటర్ పరీక్షల ఫీజు చెల్లించాలి

నవ తెలంగాణ- నాంపల్లి

2023 ఏప్రిల్, మే మాసాలలో జరిగే ఓపెన్ టెన్త్, ఇంటర్ పరీక్ష ఫీజులను ఫిబ్రవరి 22 లోగా మీసేవ కేంద్రాలలో చెల్లించి ఆ రసీదులను కళాశాలలో అందజేయాలని నాంపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యయన కేంద్రం సమన్వయకర్త, ప్రిన్సిపాల్ గంధం మోహన్ రావు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నిర్ణీత రుసుముతో ఫిబ్రవరి 1వ తేదీ నుండి 10 వ తేదీ వరకు, ఫిబ్రవరి 11వ తేదీ నుండి 16వ తేదీ వరకు 25 రూపాయల ఆలస్య రుసుముతో, అదేవిధంగా 17వ తేదీ నుండి 22వ తేదీ వరకు 50 రూపాయల ఆలస్య రుసుముతో చెల్లించవచ్చునని తెలిపారు.

దామరచర్ల గ్రామంలో కంటి వెలుగు ప్రారంభం

నవతెలంగాణ-దామరచర్ల

దామరచర్ల గ్రామ పంచాయితీ కార్యాలయం ఆవరణలో కంటి వెలుగు కార్యక్రమాన్ని సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నందిని, సర్పంచ్ కిరణ్, డీసీఎస్ వైస్ చైర్మెన్ నారాయణరెడ్డి, ఎంపీటీసీలు సోము సైదిరెడ్డి, బాల లక్ష్మీ సత్యనారాయణ,వైద్యాధికారి శ్రీనాథ్ ,కార్యదర్శి దుర్గయ్య , వైద్య ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మహాత్మా గాంధీ ఆశయ సాధనకు కృషి చేద్దాం

నవతెలంగాణ-చింతపల్లి

మహాత్మా గాంధీ ఆశయ సాధనకు కృషి చేద్దామని సర్పంచ్ రాటకొండ రుద్రమదేవి నరేంద్ర ప్రసాద్ అన్నారు. సోమవారం చింతపల్లి మండలంలోని కురుమేట్ న్యూట్రిషన్ ప్లాంట్లో ఏర్పాటుచేసిన మహాత్మా గాంధీ విగ్రహం పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నాది రమేష్, మాల మానాడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు గాదరి జంగయ్య, కురుమేడి గ్రామ ఉపసర్పంచ్ పెంటపల్లి జంగయ్య, కురుమేడి శీను అయోధ్య, కుమ్మరి జంగయ్య, పెంటమల శీను, తదితరులు ఉన్నారు



నాగరాజు అంతిమయాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-నాగార్జునసాగర్ సాగర్

నందికొండ మున్సిపాలిటీ ఫైలాన్ బీఆర్ఎస్ నాయకుడు బండారు నాగరాజు గుండెపోటుతో మృతి చెందారు. సోమవారం ఆయన మృత దేహానికి ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్ నివాళులర్పించి, అంతిమయాత్రలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ అబ్బిడి కృష్ణారెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాదం సపంత్ కుమార్, కర్ణ బ్రహ్మానందరెడ్డి, మన్సిపల్ వైస్ చైర్మన్ మంద రఘువీర్(బిన్ని), కౌన్సిలర్లు రామకృష్ణ,ఆదాసు విక్రమ్, పట్టణ కార్యదర్శి భూషరాజుల కృష్ణయ్య, బీసీ టౌన్ అధ్యక్షుడు ఊర శ్రీనివాస్, రాంబాబు, అర్షద్,ధర్మారెడ్డి, కోట్ల సైదులు, అర్జున్, శివ,తదితరులు పాల్గొన్నారు.

గాంధీ వర్ధంతి

నవతెలంగాణ-చిట్యాల

జాతిపిత మహాత్మా గాంధీ 75వ వర్ధంతి పురస్కరించుకొని చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామంలోని సౌమ్య విద్యామందిర్ ఉన్నత పాఠశాలలో సోమవారం 75 మంది విద్యార్థులు ఆయనకు స్వరనీరాజనం పలికారు. రఘుపతి రాఘవ రాజారామ్ పాటను లయబద్ధంగా ఆలపించారు. జనవరి 30వ తేదిన గాంధీ 75వ వర్ధంతి సందర్భంగా 75 మంది విద్యార్థులు 75 సార్లు సామూహిక గానం చేసినట్లు ప్రిన్సిపాల్ బొడిగె విజయ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా గాంధీ చిత్రపటానికి ఆయన పూలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం ప్రిన్సిపాల్ విజయ్ కుమార్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బొడిగె రాణి, రుద్రారపు లావణ్య, రెడ్డిమల్ల ప్రశాంతి, మునుకుంట్ల వేణు, రొండి మాధవి, మర్రి రామలింగం, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

పరీక్షా ఫలితాల విడుదల

నవతెలంగాణ-నల్లగొండ డెస్క్

ఎన్జీ కళాశాల 3 వ 5వ రెగ్యులర్, అదేవిధంగా 3వ సెమిస్టర్ బ్యాక్లాగ్ పరీక్ష ఫలితాలను మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ మిర్యాల రమేష్ సోమవారం విడుదల చేశారు. పరీక్షా ఫలితాలను www.ngccoe.nalgonda.org వెబ్సైట్ ద్వారా పొందవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్జీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఘనశ్యామ్, వైస్ ప్రిన్సిపల్ సయ్యద్ మునీర్, అంతటి శ్రీనివాసులు, కళాశాల పరీక్షల నియంత్రణ అధికారి బీ.నాగరాజు, ఎంజీయూ ఏసిఓఈ హరీష్ కుమార్, డాక్టర్ దీపిక తదితరులు పాల్గొన్నారు.

మాభూమి మాకే ఇవ్వాలి

నవతెలంగాణ-నల్లగొండ డెస్క్

దేవరకొండ శాసనసభ్యులు గతంలో తమకు కేటాయించిన భూములను తమకే ఇవ్వాలని తెలంగాణ నాయి బ్రాహ్మణ సేవా సంఘం దేవరకొండ డివిజన్ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షులు నేలపట్ల రమేష్ మాట్లాడుతూ కొండమల్లేపల్లి గ్రామ శివారులోని సర్వేనెంబర్ 107 లో ప్రభుత్వ భూమిలో 2004 ఆగస్టు 15న ఒక ఎకరం 10 గుంటల భూమిని కేటాయించి 46 ఇళ్ల స్థలాలకు పట్టాలు పంపిణీ చేశారని తెలిపారు. గుట్టలు, రాళ్లుగా ఉన్న ఆ ప్రాంతాన్ని 20 లక్షలు పెట్టి చదును చేశామని అక్కడ సంఘాన్ని కూడా ఏర్పాటు చేసుకున్నామని పేర్కొన్నారు. కొంతమంది యాదవులు ఎలాంటి ఆధారాలు లేకున్నా భూమి మాది అని బెదిరిస్తున్నారని పేర్కొన్నారు. ఇదే విషయమై గతంలో ఆర్డీవో, తాసిల్దారును కూడా కలిసినట్లు తెలిపారు. అయితే కొత్తగా మరొక సమస్య తన ముందుకు వచ్చిందని పేర్కొన్నారు. ప్రస్తుతం తమకు కేటాయించిన భూమిలో పోలీస్ స్టేషన్ కట్టుకోవడానికి అనుమతి ఉందని ఆ స్థలంలోకి రావద్దంటూ తాసిల్దార్ పేర్కొంటున్నారని తెలిపారు. తమకు కేటాయించిన భూమిని తమకే ఇవ్వాలని పోలీస్ స్టేషన్ నిర్మాణానికి ఇచ్చినటువంటి అనుమతి లేఖను వెనక్కి తీసుకోవాలని కోరారు.ఈ ధర్నా కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు నేలపట్ల కొండల్, నాయకులు జి యాదయ్య, నేలపట్ల యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

అమరవీరులకు నివాళులర్పించిన అదనపు కలెక్టర్

నవతెలంగాణ-నల్లగొండ డెస్క్

అమర వీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో స్వాతంత్ర్య పోరాటంలో ప్రాణ త్యాగం చేసి అమరులైన అమర వీరులను స్మరిస్తూ రెండు నిముషాలు మౌనం పాటించిన అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, కలెక్టర్ కార్యాలయ పరిపాలన అధికారి మోతి లాల్, అధికారులు, సిబ్బంది.

టైలరింగ్‌లో ఉచిత శిక్షణ

నవతెలంగాణ-నల్లగొండ డెస్క్

ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని నిరుద్యోగ గ్రామీణ మహిళలకు టైలరింగ్‌లో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు ఎస్బీఐ ఆర్సెటీ డైరెక్టర్ ఈ రఘుపతి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 30 రోజులపాటు ఇచ్చే ఈ ఉచిత శిక్షణలో భోజన, వసతి సౌకర్యం కల్పిస్తారని పేర్కొన్నారు. 18 నుండి 45 సంవత్సరాలలోపు వయస్సు కలిగి ఉండి 10వ తరగతి పాసైన నిరుద్యోగ మహిళలు ఫిబ్రవరి 5వ తేదీలోగా ఎస్బీఐ ఆర్సెటీ రాంనగర్ నల్లగొండలో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. వివరాలకు 9701009265ను సంప్రదించాలని పేర్కొన్నారు.

చిన్నారిని ఆశీర్వదించిన దైద రవీందర్

చిట్యాలటౌన్: చిట్యాల పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పంతంగి వెంకన్నగౌడ్ మనవరాలు పుట్టినరోజు వేడుకలకు కాంగ్రెస్ పార్టీ నకినకల్ నియోజకవర్గ ఇన్‌చార్జి దైద రవీందర్, చిట్యాల మండల అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీనరసింహాలు హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. వారి వెంట ఓబిసిఎల్ కన్వీనర్ జంపాల వెంకన్న, ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ జిట్టా స్వామి, వెంకన్న, రాజశేఖర్, పందిరి సతీష్, శ్రావణ్ తదితరులున్నారు.

వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-చిట్యాల

చిట్యాల మండలం ఏపూరు గ్రామంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. పోలిసులు తెలిపిన వివరాల ప్రకారం ఖమ్మం జిల్లా కుసుమంచి మండలానికి చెందిన భూక్యా సైదులు అతని భార్య పావని ఇరువురు గత కొంత కాలంగా చిట్యాల మండలం ఏపూరు గ్రామంలో కూలి పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఆదివారం రాత్రి సైదులు(30) ఫ్యాన్ కు ఉరి వేసుకుని మృతి చెందాడు . మృతుని సోదరుడు భూక్యా మంగిలాల్ పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతుని సోదరుడు సైదులు ,పావని వీరు ఇరువురి మధ్యన తరచూ చిన్న చిన్న గొడవలు జరుగుతుండేవని , భార్య ను ఇంటి బయట పెట్టాడని తెలిపారు. ఇంటి లోపల సీలింగ్ ఫ్యాన్‌కు సున్నితో ముడి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడని తెలిపాడు.

ముందస్తు పరీక్షలతో విద్యార్థులకు నష్టం

తెలంగాణ-నల్లగొండ డెస్క్

తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి అకాడమిక్ క్యాలెండర్ ప్రకారం, మిగతా యూనివర్సిటీల మాదిరిగా పీజీ ఫస్ట్, థర్డ్ సెమిస్టర్ పరీక్షలు ఫిబ్రవరి చివరివారంలో నిర్వహించాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ యూనివర్సిటీ రిజిస్టర్ కృష్ణారావు కు సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, యూనివర్సిటీ గౌరవ అధ్యక్షులు మల్లం మహేష్ మాట్లాడుతూ సిలబస్ పూర్తికాకుండానే ముందస్తుగా పరీక్షలు నిర్వహించడం వల్ల విద్యార్థులు నష్టపోయే అవకాశం ఉందన్నారు. అందువల్ల సిలబస్ పూర్తయిన అనంతరం ఫిబ్రవరి చివరి వారంలోనే పరీక్షలు నిర్వహించాలనికోరారు. రిజిస్టర్ ను కలిసిన వారిలో ఎస్ఎఫ్ఐ యూనివర్సిటీ నాయకులు దేగ మల్లేష్, పరశురాములు, తిరుపతి, అశోక్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

మహాత్ముని అడుగుజాడల్లో నడవాలి

నవతెలంగాణ-దేవరకొండ

మహాత్ముని అడుగుజాడల్లో నడవాలని పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వాస వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. సోమవారం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ 75వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా గాంధీ బజార్లోని గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి జి. జంగయ్య, కోశాధికారి కొత్త సుబ్బారావు, మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ, సముద్రాల ఆనంద, వెంకన్న, నీల రవి, మురళి ,రాజారావు, ఆలంపల్లి గోపి, ప్రేమయ్య, కిషన్, రమణయ్య తదితరులు పాల్గొన్నారు .కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శి ,మాజీ ఎమ్మెల్యే బాలునాయక్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి యూనిస్, కిన్నెర హరికృష్ణ, రామ్ సింగ్ నాయక్ ,ఎండి ఉమేన్ ఖాసీం, సుజిత్ ,అమర్, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి : అహింస, సత్యగ్రహం అనే ఆయుధాలతో స్వాతంత్ర సంగ్రామాన్ని ముందుకు నడిపించిన జాతిపిత మహాత్మ గాంధీ వర్ధంతి సందర్భంగా సోమవారం స్థానిక మండలం ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి జాతిపిత మహాత్మ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ పర్యవేక్షకులు ప్రదీప్ కుమార్, పంచాయతీ రాజ్ అసిస్టెంట్ ఇంజనీర్ పాల మోహన్, ఏపీవో యాదయ్య, కార్యాలయ సిబ్బంది విజయ, బీఆర్ఎస్ నాయకులు నగేష్, ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ : మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా స్థానిక మహాత్మా గాంధీ విగ్రహం వద్ద సోమవారం డీసీసీ అధ్యక్షులు కేతావత్ శంకర్‌నాయక్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో చిరుమర్తి కృష్ణయ్య, బత్తుల లక్ష్మారెడ్డి, ముదిరెడ్డి నర్సిరెడ్డి, పగిడి రామలింగయాదవ్, పొదిల శ్రీనివాస్, ఐఎన్టియూసీ టౌన్ ప్రెసిడెంట్ చాంద్ బాషా, వర్కింగ్ ప్రెసిడెంట్ సలీం, ఓబీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మెరుగు శ్రీనివాస్, తలకొప్పుల సైదులు , కందుల నరసింహారెడ్డి , ఇమ్రాన్, బసవయ్య గౌడ్, మాలి కాంత రెడ్డి, పోలగాని వెంకటేష్‌గౌడ్, ఎన్ఎస్‌యూఐ హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

హత్ సే హత్ జోడో అభియాన్ పాదయాత్ర

నవతెలంగాణ-చండూర్

హత్ సే హత్ జోడో అభియాన్ కార్యక్రమంలో భాగంగా చండూరు మున్సిపాలిటీ కేంద్రంలో సోమవారం ఏఐసీసీ సభ్యురాలు మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి పాల్వాయి స్రవంతి రెడ్డి జాతీయ జెండా ఎగరవేసి, ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించి, మున్సిపాలిటీ కేంద్రంలో నిర్వహించిన పాదయాత్రలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా చండూరు మున్సిపాలిటీ కేంద్రంలో సోమవారం ఏఐసీసీ సభ్యురాలు మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి పాల్వాయి స్రవంతి రెడ్డి జాతీయ జెండాఎగరవేసి, ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

అధ్యక్షుడిగా నల్ల సత్యనారాయణ

నవతెలంగాణ-చండూర్

మంచికంటి యాదగిరి జూనియర్ కళాశాల పేరెంట్స్ అసోసియేషన్ సమావేశం నిర్వహించారు. కమిటీలో అధ్యక్షుడిగా నల్ల సత్యనారాయణ, ఉపాధ్యక్షులుగా గుంటి కాడి మంజుల, ప్రధాన కార్యదర్శిగా కర్నాటి చంద్రశేఖర్, కోశాధికారిగా బొమ్మల శంకరయ్య సలహాదారులుగా జీడిమెట్ల రవీందర్ ఎన్నుకున్నారు.

బక్కతట్ల
ఇద్దమ్మ మృతి బాధాకరం

నవతెలంగాణ-చందంపేట

నేరడుగొమ్ము మండలం పెద్దమునిగల్ గ్రామానికి చెందిన బక్కతట్ల ఇద్దమ్మ మృతి బాధాకరం అని దేవరకొండ శాసన సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.సోమవారం నేరడుగొమ్ము మండలం పెద్దమునిగల్ గ్రామంలో ఇద్దమ్మ దశదిన కర్మలో పాల్గొని ఆమె చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు పరామర్శించారు. ఆయన వెంట ఎంపీపీ బాణావత్ పద్మహన్మ నాయక్,సర్పంచుల ఫోరం అధ్యక్షులు లోకసాని తిరపతయ్య,మండల ప్రధాన కార్యదర్శి కేతవత్ రవీందర్, వాడిత్య బాలు,బోడ్డుపల్లి కృష్ణ,బాణావత్ భారత్ కుమార్,కుంభం నరేష్ గౌడ్,దూడ బావోజి తదితరులు పాల్గొన్నారు.

చెరువులో
పడి బాలుడి మృతి

నవతెలంగాణ-కేతపల్లి

చెరువులో పడి బాలుడు మృతి చెందిన సంఘటన కేతపల్లి మండలంలోని గుడివాడ గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు గ్రామస్తుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని గుడివాడ గ్రామానికి చెందిన పట్టేటి రాణి కుమారుడు పట్టేటి శివ వయసు 8 అనే బాలుడు సోమవారం సాయంత్రం పాఠశాల నుంచి ఇంటికి రాగానే బహిరా భూమికని స్థానిక గ్రామంలోని చెరువు దగ్గర కు వెళ్లాడు. చెరువు అలుగు వద్ద నీరు పారుతుండటంతో బండ పాకురుగా మారి ఉంది. శివ కాలుజారి అకస్మాత్తుగా చిరులోకి మునిగిపోయి అక్కడికక్కడే మృతి చెందాడు. తోటి బాలురు చూసి వారి కుటుంబ సభ్యులకు తెలియజేయడంతో వారు వచ్చి చూడగా శివ అప్పటికే మృతి చెంది ఉన్నాడు. బాలుడు మృతి చెందడంతో కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమయ్యారు.

శాలివాహనుల అభ్యున్నతికి కృషి

●ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

శాలివాహనుల (కుమ్మర్ల)అభ్యున్నతికి కృషి చేస్తానని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పేర్కొన్నారు. సోమవారంనార్కట్ పల్లి మండల శాలివాహనులు (కుమ్మర్లు) రాష్ట్ర కార్యదర్శి రాధారపు బిక్షపతి ఆధ్వర్యంలో క్యాంపు కార్యాలయంలో నవరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యను కలిసి వినతిపత్రం, తమ కులస్తులు తయారుచేసిన మట్టి పాత్రలను అందజేశారు. మండల కేంద్రంలోఏర్పాటు కోసం ప్రభుత్వ స్థలము కేటాయించాలని, కమ్యూనిటీ భవనానికి నిధులు కేటాయించాలని ఎమ్మెల్యేని కోరారు. స్పందించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ నేటి పరిస్థితులలో ఆహారం కలుషితం అవుతున్న సందర్భంగా, మట్టి పాత్రలోని ఆహారం ఆరోగ్యంగా ఉంటుందని, మట్టిపాత్రల తయారీ కేంద్రము" నకు స్థలం కేటాయిస్తానని, కమ్యూనిటీ భవనమునకు నిధులు కేటాయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమములో మండల శాఖ అధ్యక్షులు నిమ్మనగోటి వెంకన్న, ప్రధానకార్యదర్శి రాధారపు రమేష్, పట్టణ అధ్యక్షులు రాధారపు యాదగిరి, ప్రధాన కార్యదర్శి మాసంపల్లి సైదులు మండల నాయకులు బండారు.సత్యనారాయణ, రాచకొండ శంకర్, చేత్రరాబు సత్తయ్య, నరుకుడు పిండెల నర్సింహ్మా, మిడిదొడ్డి రమేష్, రాధారపు బిక్షం, రాధారపు మల్లేశం, ఒరుగంటి సైదులు, తదితరులు పాల్గొన్నారు.

బాలికల హక్కుల పట్ల చైతన్యం కల్పించాలి

నవతెలంగాణ-పెద్దవూర

బాలికల హక్కుల గురించి చైతన్యం కల్పించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా బాలల పరిరక్షణ విభాగాధికారి రమణి తెలిపారు. సోమవారం జాతీయ బాలికల దినోత్సవం వారోత్సవాల సందర్భంగా మండలంలోని చింతపల్లి అంగన్‌వాడీ కేంద్రాలలో బేటీబచావో-భేటీ పడావో కార్యక్రమాన్నీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలిక విద్యా ప్రాముఖ్యత, ఆరోగ్యం, పోషణపై అవగాహన పెంచడం వంటివి జాతీయ బాలికల దినోత్సవ లక్ష్యాలన్నారు. ఈ కార్యక్రమంలో అనుముల ఐసీడీఎస్ ప్రాజెక్టు సూపర్ వైజర్ గౌసియా బేగం, సర్పంచ్ సుంకిరెడ్డి ప్రభావతి, ఉప సర్పంచ్ భారతి, ఆశా వర్కర్ జ్యోతి, సునీత, అంగన్‌వాడీ టీచర్లు బుచ్చమ్మ, నీల, గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు, తదితరులు పాల్గొన్నారు.

సీపీఎస్ ఉద్యోగుల డబ్బులతో ఆదానికి అప్పులిచ్చారు

నవతెలంగాణ-దేవరకొండ

వ్యాపారవేత్త గౌతమ్ ఆదాని గ్రూపుకు ఎల్ఐసి, ఎస్బిఐ ఇచ్చిన రుణాల్లో 67 శాతం డబ్బులు సిపిఎస్ ఉద్యోగులకు చెందినవేనని ఆయన అప్పు వల్ల సిపిఎస్ ఉద్యోగులకు ముప్పు ఏర్పడిందని తెలంగాణ రాష్ట్ర సిపిఎస్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు సిరందాసు రాందాస్ అన్నారు. సోమవారం దేవరకొండ మండలం సిపిఎస్ ఉద్యోగులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశంలో కర్నాటి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణలోనే అగ్ర భాగంలో నల్లగొండ షీ టీమ్స్


●ఎస్పీ అపూర్వరావు

నవతెలంగాణ -నల్లగొండ డెస్క్

తెలంగాణ రాష్ట్రంలోనే అగ్ర భాగంలో నల్లగొండ షీ టీమ్స్ పనిచేస్తుందని జిల్లా ఎస్పీ కే.అపూర్వరావు అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో రాష్ట్రంలోనే నల్లగొండ జిల్లా షి టీమ్ మెరుగైన పని తీరు చేస్తూ అగ్ర భాగంలో ఉన్నందున ఉమెన్ సేఫ్టీ వింగ్ వారి ఆధ్వర్యంలో రాష్ట్ర లోని ఏనిమిది జిల్లాల షి టీమ్ బృందాలకు ఒక రోజు శిక్షణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. మహిళల సమస్యలపై ఫిర్యాదు చేయడానికి సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు నల్లగొండ 9963393970, షీ టీమ్ మిర్యాలగూడ 8688388489 , దేవరకొండ 9705080942 సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ కె.ఆర్.కె ప్రసాద్ రావు, ఉమెన్ సేఫ్టీ వింగ్ డి.యస్.పి శేఖర్ రెడ్డి, సి. ఐ శ్రీనివాస్,షి టీమ్ ఇంఛార్జి సిఐ రాజశేఖర్ గౌడ్ పాల్గొన్నారు.

మన ఊరు మనబడి పనుల పరిశీలించిన జాయింట్ కలెక్టర్

నవతెలంగాణ-హలియా




అనుముల మండలంలోని ప్రాథమిక పాఠశాల కొత్తపల్లి పంగవానికుంట తండాలను సోమవారం జాయింట్ నల్గొండ కలెక్టర్ తనిఖీ చేశారు. ఫిబ్రవరి రెండవ తారీకు ప్రారంభించడానికి సిద్ధం చేయాలని ఆమె అన్నారు. జరుగుతున్నటువంటి పనులను చూసి ఆమె సంతృప్తి వ్యక్తం చేశారు. ఆమెతో పాటు పంచాయతీరాజ్ డిఇ మండల విద్యాధికారి బాలు ఏఈ సాయి మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చీకటి మామిడి గ్రామ ఉప సర్పంచ్‌గా ఏరుకొండ శీను

నవతెలంగాణ-మునుగోడు

మునుగోడు మండలంలోని చీకటి మామిడి గ్రామ ఉప సర్పంచ్ గా గత నాలుగు సంవత్సరాలుగా పదవిలో కొనసాగుతున్న



పోలగోని ప్రకాష్ పై కు డిసెంబర్ 28న అవిశ్వాసం పెట్టడంతో ఉప సర్పంచ్ పదవి జనవరి 4న కోల్పోవడంతో అదే స్థానంలో సోమవారం ఎంపీడీవో జానయ్య , ఎంపీఓ సుమలత సమక్షంలో నాలుగో వార్డు సభ్యులు ఏరుకొండ శీను ను పాలకవర్గ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ సందర్భంగా శీను మాట్లాడుతూ మునుగోడు మండలంలో చీకటి మామిడి గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని అన్నారు.

శీనుకు ఎంపీపీ సన్మానం

ఉప సర్పంచ్ గా ఎన్నికైన శ్రీనును ఎంపీపీ కర్నాటి స్వామి యాదవ్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఈద నిర్మల శరత్ బాబు , వార్డు సభ్యులు జీడిమడ్ల నరసింహ , పల్లె ఉమారాణి , జీడిమెట్ల అనిత టిఆర్ఎస్ మండల నాయకులు ఏడుకొండల నాగరాజ్ , జీడిమడ్ల జలంధర్ , జీడిమడ్ల శివరాజ్ , జగన్ , లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు లక్ష్యంతో చదివి అధిక మార్కులు సాధించాలి

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

విద్యార్థులు లక్ష్యంతో చదివి పదవ తరగతి పరీక్ష ఫలితాలలో అధిక మార్కులు సాధించాలని కొండమల్లేపల్లి ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డిలు అన్నారు. సోమవారం పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు స్నాక్స్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులకు సాయంత్రం స్టడీ అవర్లో గతంలో మాదిరిగానే నేటి నుంచి పదవ తరగతి పరీక్షలు పూర్తయ్యే వరకు ప్రతిరోజు వివిధ రకాల స్నాక్స్ ను అందజేస్తామని అన్నారు. విద్యార్థులు ఎవరు కూడా అధైర్య పడకుండా పదవ తరగతి పరీక్షలు



లక్ష్యంగా ఎంచుకొని అధిక మార్కులు సాధించే దిశగా చదువుతూ పాఠశాలకు మంచి ప్రతిభ కనబరచాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మంద సత్యనారాయణ, ఉపాధ్యాయులు సిహెచ్ శ్రీనివాసులు, కొర్ర లోక్యా నాయక్, శ్రీనయ్య అక్కిరెడ్డి ,నల్ల నరసింహ, కే వెంకటేశ్వర్లు , మంగ్యా నాయక్, ఖదీర్, మహేందర్ ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

రవీంద్రభారతిలో భగవదజ్జుకం నాటక ప్రదర్శనలు

అభ్యాస్ టెక్నో హైస్కూల్ విద్యార్థి ద్యుమాన్ చంద్ర ప్రతిభ

నవతెలంగాణ-మిర్యాలగూడ : హైదరాబాద్ రవీంద్ర భారతి లో సోమవారం సీజన్ 4 కిడ్స్ డ్రామా యాక్టింగ్ వర్క్ షాప్ ముగింపు సందర్భంగా రసవత్తరమైన భగవదజ్జుకం నాటకం ప్రదర్శన చేశారు.

ఏడవ శతాబ్దానికి చెందిన బోధాయనుడు సంస్కృతంలో రచించిన దశరూపకంలోని ఒక ఘట్టమే భగవదజ్జుకం. రెండు ఆత్మల పరస్పర మార్పిడి ఈ వినోదాత్మక నాటకం యొక్క ప్రధాన ఇతివృత్తం. ఈ నాటకాన్ని తెలంగాణ మీడియా అండ్ నాటక రిపర్టరీ వ్యవస్థాపకులు రమేష్ కిషన్ గౌడ్ ఆంగ్లంలోనికి తర్జుమా చేసి సీజన్ 4 కిడ్స్ డ్రామా యాక్టింగ్ ద్వారా చిన్నారులకు శిక్షణ అందించి ముగింపు ఉత్సవంలో భాగంగా ప్రదర్శింపచేశారు. ఈ వినోదాత్మక నాటకం ప్రేక్షకులను ఎంతగానో అలరించింది. తెలంగాణ భాష సంస్కృతిక సంఘం సంచాలకులు మామిడి హరికృష్ణ హాజరైచిన్నారుల నటనాకౌశలాన్ని ప్రశంసనీయ మన్నారుమీడియా, నాటక, చలన చిత్ర పరిశ్రమలో తెలంగాణ వాదం, ఆత్మను ప్రతిఫలింపచేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ఇందులో భాగంగా అనేక కార్యక్రమాలు చేపట్టారు. దీనిలో భాగంగానే ఈ నాటకం ఆన్‌లైన్ మాధ్యమంగా చిన్నారులకు రమేష్ కిషన్ గౌడ్ ఆధ్వర్యంలో రూపొందించి నిర్వహించి ప్రదర్శింప చేయడం జరిగిందని తెలియజేశారు. ఈ యజ్ఞంలో కర్త, కర్మ, క్రియ, అన్ని తానే వ్యవహరించిన రమేష్ కిషన్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ నాటక ప్రదర్శనలో మిర్యాలగూడ అభ్యాస్ టెక్నో హైస్కూల్ లో చదువుతున్న ఆరవ తరగతి విద్యార్థి ద్యుమాన్ చంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా ద్యుమాన్ చంద్రను వారి తల్లిదండ్రులు ఆదె సత్యనారాయణ, శోభారాణి లను అభ్యాస్ టెక్నో స్కూల్ డైరెక్టర్ పుష్పలత, చైర్మన్ వంగాలనిరంజన్ రెడ్డి, ప్రిన్సిపల్ పాండురంగారావు ప్రత్యేకంగా అభినందించారు.